# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT
9948686969
9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 బుధవారం 29 జనవరి 2025

Digital Edition


## తొక్కిసలాట తర్వాత సీఎం

## యోగి సంచలన ప్రకటన

ప్రజా గొంతుక డెస్క్ మౌని అమావాస్య రోజున మహా కుంభమేళాలో అర్ధరాత్రి తొక్కిసలాట జరిగింది. దీని తరువాత పరిస్థితి ఇప్పుడు అదుపులోకి వచ్చింది. గట్టి భద్రత మధ్య స్నానం మళ్లీ ప్రారంభమైంది.పరిస్థితి ఇప్పుడు అదుపులో ఉంది. సంగంలో స్నానం కొనసాగుతుంది. భక్తులు విశ్వాసం కోల్పోతున్నారు. దీనితో పాటు, సంగం వెళ్ళే బదులు ఎక్కడ ఉన్నా స్నానం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. మహా కుంభమేళాలో తొక్కిసలాట తర్వాత పరిస్థితిని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నిశితంగా పరిశీలిస్తున్నారు. సిఎం యోగి సోషల్ మీడియా హ్యాండిల్ ఎక్స్ లో పోస్ట్ చేయడం ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. “2025 మహా కుంభమేళా, ప్రయాగ్‌రాజ్‌కు వచ్చిన ప్రియమైన భక్తులారా, మీరు సమీపంలో ఉన్న గంగా ఘాట్‌లో స్నానం చేయండి, సంగం వైపు వెళ్లడానికి ప్రయత్నించవద్దు” అని ముఖ్యమంత్రి అన్నారు.



## రెండు రోజుల్లో కులగణనముసాయిదా..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల గణనపై మూఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని అన్నారు. రాష్ట్రంలో పూర్తి చేసిన కుల గణన పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేపై ప్రశంసలు అందుతున్నాయన్నారు. కాగా సర్వేకు సంబంధించిన ముసాయిదా సిద్ధమయిందని.. ఒకటి రెండు రోజుల్లో సమర్పిస్తామని అధికారులు వివరించారు. పూర్తి నివేదికను ఫిబ్రవరి 2వ తేదీ లోగా కేబినెట్ సబ్ కమిటీకి అందజేస్తామని సీఎంకు వివరించారు.



## పాకిస్తాన్ పేరు మార్పు..

### ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం!

ప్రజా గొంతుక డెస్క్ పాకిస్తాన్ పేరుతో ఏపీలో ఒక కాలనీ ఉందని తెలుసా? మీరు వింటున్నది నిజమే. విజయవాడలో పాకిస్తాన్ కాలనీ పేరుతో ఓ ప్రాంతమే ఉంది. ఎప్పటినుంచో ఆ పేరు కొనసాగుతోంది. అయితే కాస్త భిన్నంగా ఉండడంతో తమ కాలనీ పేరు మార్చాలని ఎప్పటినుంచో కాలనీవాసులు కోరుతూ వచ్చారు. ఎన్నో సందర్భాల్లో విన్నవించారు కూడా. అయితే ఎట్టకేలకు వారు అనుకున్నది సాధించారు. ఆ కాలనీ పేరును మార్చేశారు. కొత్తగా మరో పేరును పెట్టారు. దీంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఎప్పటి నుంచో పేరు మార్చాలని డిమాండ్ విజయవాడ కార్పొరేషన్ పరిధిలో 62వ డివిజన్ పరిధిలో పాకిస్తాన్ కాలనీ ఉంది. తాజాగా కాలనీ పేరు మారుస్తూ గెజిట్ ఇచ్చారు అధికారులు. భగీరథ కాలనీగా పేరు మార్చారు. కొత్త పేరుతో ఈ ప్రాంతంలో నివాసం ఉండే దాదాపు 60 మందికి ఆధార్ కార్డులో చిరునామాను కూడా మార్చినట్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు



## కేటీఆర్ కు కోమటిరెడ్డి కౌంటర్..

ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నల్లగొండ బీఆర్ఎస్ రైతు ధర్నాలో చేసిన వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కౌంటర్ ఇచ్చారు.కేటీఆర్ పనికిరానోడు.. పనికి రాని మాటలు మాట్లాడుతున్నాడు. నల్లగొండలో కేటీఆర్ మీటింగ్‌కు మా మీటింగ్ కు వచ్చే పల్లీలు,ఐస్ క్రీం లు అమ్ముకునే వారు వచ్చేంత మంది కూడా రాలేదు. నల్లగొండలో టీ హాబ్‌కు తాళం వేసిందే కేటీఆర్. ఎస్ఎల్‌బీసీ ఎందుకు పూర్తి చేయలేకపోయారు? కంపెనీలు ఎందుకు తేలేకపోయారు. హరీష్‌రావు, కేటీఆర్ మీరు నా కాలి గోటికి కూడా సరిపోరు. కేటీఆర్ నీలాగా నాపై అవినీతి ఆరోపణలు లేవు. లక్షల కోట్లు సంపాదించుకోలేదు. కేసీఆర్ లాగా నేను ఎలక్షన్, కలెక్షన్ చేయలేదు. నేను మాట్లాడితే బీఆర్ఎస్ చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది.ప్రతిపక్ష నేత పదవి కోసం హరీష్ రావు, కేటీఆర్ కత్తులతో పొడుచుకుంటున్నారు. గతంలో ప్రతిపక్ష నేతగా భట్టి పాదయాత్ర చేసి..ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. బడ్జెట్ సెషన్‌కు కేసీఆర్ వస్తడో రాడో చెప్పాలి.తెలంగాణ ఉద్యమంలో గద్దర్ ఉన్నరా? బండి సంజయ్ ఉన్నరా? గద్దర్‌కు అవార్డ్ ఇస్తే తప్పేంటి? కేంద్ర మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ అలా మాట్లాడకుండా ఉండాల్సింది.



## 7 నెలల జీతం ఇస్తాం.. రిజైన్ చేయండి



## చర్లపల్లి నుంచి మహాకుంభమేళాకు ప్రత్యేక రైళ్లు

ప్రజా గొంతుక డెస్క్ కుంభమేళాకు వెళ్లే భక్తులకు దక్షిణ మధ్య రైల్వే మరో గుడ్‌న్యూస్ చెప్పింది. యాత్రికుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని నాలుగు ప్రత్యేక రైళ్లను ప్రకటించింది.హైదరాబాద్ లోని చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ఈ రైళ్లను ఆపరేట్ చేయనుంది.ఈ మేరకు అధికారులు వివరాలను వెల్లడించారు.చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ధన్ పూర్ కు దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైలును ప్రకటించింది. ఈ ట్రైన్ (నెంబర్ 07079)ఫిబ్రవరి 5వ తేదీన చర్లపల్లి నుంచి మధ్యాహ్నం 3 గంటలకు బయల్దేరుతుంది. రెండో రోజు రాత్రి 11. 55 గంటలకు ధన్ పుర్ కు చేరుకుంటుంది. ఇక ధన్ పుర్ నుంచి చర్లపల్లి మధ్య మరో సర్వీస్(07080) అందుబాటులో ఉంటుంది. ఈ ట్రైన్ ఫిబ్రవరి 7వ తేదీన ధన్ పుర్ నుంచి మధ్యాహ్నం 3 గంటలకు బయల్దేరుతుంది. రెండో రోజు రాత్రి 11. 45 గంటలకు చర్లపల్లి రైల్వే స్టేషన్ కు చేరుతుంది.ఇక ఫిబ్రవరి 7వ తేదీన కూడా చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ధన్ పుర్ మధ్య మరో రైలు(ట్రైన్ నెంబర్ 07077) అందుబాటులో ఉంటుంది. ఈ ట్రైన్... మధ్యాహ్నం 3 గంటలకు బయల్దేరుతుంది. రెండో రోజు రాత్రి 11.55 గంటలకు ధన్ పుర్ చేరుతుంది. ఇక ధన్ పుర్ నుంచి కూడా చర్లపల్లి మరో ట్రైన్ (07078)అందబాటులో ఉంటుంది. ఈ రైలు ఫిబ్రవరి 9వ తేదీన బయల్దేరి... రెండు రోజు రాత్రి 11. 45 గంటలకు చర్లపల్లి రైల్వే స్టేషన్ కు చేరుతుంది.



## తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

ప్రజా గొంతుక డెస్క్ తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కు షెడ్యూల్ విడుదలైంది. ఏపీ, తెలంగాణలో మూడు చొప్పున స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి.మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ విడుదల కానుంది. అదే నెల 27న పోలింగ్ నిర్వహించి.. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.ఏపీలో ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయ స్థానానికి పోలింగ్ జరగనుంది. తెలంగాణలో మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. అదే స్థానంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా జరగనున్నాయి. వీటితో పాటు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది.




## అతిపెద్ద కుంభకోణంలో కేజ్రీవాల్ ప్రమేయం

ప్రజా గొంతుక డెస్క్ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ప్రజాధనాన్ని లూటీ చేయడానికి తమ అధికారాన్ని దుర్వినియోగం చేశారని కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు.ఢిల్లీ ప్రజలు కష్టాల్లో ఉన్న సమయంలో వారిని విడిచిపెట్టాడని, వారి పరిస్థితి దిగజారడానికి కేజ్రీవాలే కారణమన్నారు. ఇంతకుముందు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలు అమలు చేయడంలో విఫలం అయ్యారని ఆరోపించారు.



# రైతులు వ్యవసాయ తో పాటు పాడి పశువులను పెంచాలి.. డాక్టర్ మల్లేశం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:





కరీంనగర్ ఉమ్మడి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ రాఘవ ఆధ్వర్యంలో బుధవారం ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామం లో ఉచిత పశువైద్య శిబిరం, గర్భకోశ వ్యాధి మరియు చూడి పరీక్ష శిబిరం దూడల నట్టల నివారణ మందులు త్రాగించిడం జరిగింది. ఈ సందర్భంగా పాడి రైతులకు కృత్రిమ గర్భధారణ వల్లే మేలు జాతి ఆడదూడలు జన్మిస్తాయని పాడి రైతులు కృత్రిమ గర్భధారణ చేసుకోవాలని పశు వైద్యులు సూచించారు.కరీంనగర్ ఉమ్మడి జిల్లా సూపర్ వైజర్ రాఘవ రైతులకు కృత్రిమ గర్భధారణ ద్వారా అధిక పాల దిగుబడి పేరుగుతుందని, మేలుజాతి దూడలు జన్మింస్తయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్కువ పాలు ఇచ్చే ( గేదే) లింగాల కిషన్ రెడ్డి,(ఆవు) గోలి నాగరాజు, లను గుర్తించి ప్రభుత్వ ప్రోత్సాహకంగా పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో వారికి శాలువ తో సన్మానించి పాలక్యానులు అందించడం జరిగినది. శిబిరం లో గర్భకోశం వ్యాధి చికిత్సలు.39, కృత్రిమ గర్భధారణ.5 దూడలకు నట్టల నివారణ మందులు.36 పశువులకు సాధారణ చికిత్స..28 అందించారు. కార్యక్రమంలో గోపాలమిత్రులు ప్రవీణ్, మహేశ్, ఓదెలు,పశుసంవర్ధక శాఖ సిబ్బంది , పాడి రైతులను పాల్గొన్నారు.

# అక్రమంగా దళితుల ఇళ్ళను కూల్చటం దుర్మార్గమైన చర్య

ఎమ్మార్పీఎస్- కెవిపిఎస్ (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నాగార్జున సాగర్ నియోజక వర్గం: జనవరి:29




నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండల కేంద్రము లో 40 సంవత్సరాల నుండి నివాసముంటున్న దళితుల ఇళ్ళను అక్రమంగా కూల్చివేయటాన్ని నిరసిస్తూ నిడమనూరు మండల కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ మరియు కెవిపిఎస్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యుల తో ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ చిన్న మాదిగ మాట్లాడుతూ40 సంవత్సరాల నుండి నిడమనూరు మండల కేంద్రము లో నివాసం ఉంటూ ఇంటి పన్ను ,నీటి పన్ను కరెంట్ బిల్లు , నలబై రెండు వేల రూపాయలు డిడి నిడమనూరు మండల తహశీల్దార్ పేరు మీద తీయించి జిఓ నెంబర్ 58 , 59 ప్రకారం మీకు రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి చేయకుండా నేడు ఉదయం తెల్లవారు జామున 6 గంటలకు రెవెన్యూ , పోలీసు యంత్రాంగం వచ్చి వారికి సమయం ఇవ్వకుండా ఇళ్ళను ధ్వంసం చేసి ఇంట్లో ఉన్న ఫర్నిచర్, సామాగ్రి , నగదు , వెండి , కంప్యూటర్లు అన్నీ ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని , తక్షణమే ఆ కుటుంబాలకు నష్టపరిహారం , మరియు ఇంటి స్థలం తో పాటు ఇళ్ళను కూడా నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న కుల , ప్రజా సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు , టి . ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుడు బొజ్జ పుల్లయ్య , చిన్న శేఖర్ , కిరణ్ , శివ , వెంకటయ్య , శేఖర్ , భాను , లింగయ్య , భాస్కర్ , శ్రీను , రాములు , నరేంద్ర , అశోక్ , మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మలక్ పేట యశోదా హాస్పిటల్లో ఆకలాసియా కార్డియా అనే అరుదైన జబ్బుకు మెరుగైన చికిత్స 44 సంవత్సరాల వ్యక్తి ప్రాణాన్ని కాపాడిన మలక్ పేట యశోదా హాస్పిటల్ వైద్యబృందం

ప్రజా గొంతుక జనవరి 29 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ






అకలాసియా కార్డియా అనేది ఒక అరుదైన వ్యాధి మెల్లమెల్లగా అత్యంత తీవ్రతరం అయ్యే ఈ వ్యాధి 10 వేల మందిలో ఒకరికి వచ్చే అవకాశం ఉంటుంది నోటిద్వారా ఆహారాన్ని తీసుకోలేకపోవడం ఈ వ్యాధికి ఉన్న ప్రధానమైన లక్షణం, వ్యాధి ముదిరిన కొద్దీ రోగి ఆహారం అందక నీరసించి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. ఇంతకు ముందు రోజుల్లో దీనికి శస్త్ర చికిత్స మాత్రమే ఒకే ఒక పరిష్కారం. కానీ మలక్ పేట యశోదా హాస్పిటల్ అత్యంత అధునాతన వైద్య రీతిలో దీనికి మైరుగైన చికిత్సను అందించి ఓ 44 సంవత్సరాల వ్యక్తి ప్రాణాలను కాపాడింది రంగారెడ్డి అనే 44 సంవత్సరాల వ్యక్తి గత 10 సంవత్సరాలుగా ఆహార పదార్థాలను మింగడానికి చాలా ఇబ్బంది పడుతిన్నాడు. 6 నెలలుగా అతను ద్రవ పదార్థాలను తీసుకోవడానికి కూడా చాలా ఇబ్బంది పడుతిన్నాడు. అత్యంత క్లిష్టమైన పరిస్థితిలో అతనిని మలక్ పేట యశోదా ఆసుపత్రికి తీసుకొచ్చారు. పరీక్షలు జరిపిన తర్వాత అతనికి ఉన్న జబ్బు అకలాసియా కార్డియా టైప్ 1 అని నిర్ధారించారు. డా. కిషన్ నున్సవత, కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ ఆధ్వర్యంలో పి.ఓ.ఈ.ఎమ్(పర్ ఒరల్ ఎండోస్కోపిక్ మైయోటమి) ఎండోస్కోపీ చికిత్సద్వారా అతనికి కలుగుతున్న బాధను, ఆహారం తీసుకోవడానికి ఉన్న ఇబ్బందిని నయం చేశారు. ఎండోస్కోపీ విధానంలో చికిత్స చేసిన 24 గంటల తర్వాత అతను చక్కగా నోటిద్వారా ఆహారం తీసుకోగలుగుతోందని మలక్ పేట యశోదా వైద్య బృందం తెలిపింది. ప్రస్తుతం అతను వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని, నోటిద్వారా ఆహారం తీసుకోవడానికి అతనికి ఎలాంటి ఇబ్బందీ లేదని యశోదా వైద్య బృందం తెలిపింది. మలక్ పేట యశోదా ఆసుపత్రిలో అత్యంత అధునాత సౌకర్యాలు, సాంకేతిక- వైద్య పరిజ్ఞానం, చికిత్సా పద్ధతులతో కూడిన గ్యాస్ట్రో ఎంటరాలజీ చికిత్స అందుబాటులో ఉందని, అత్యంత క్లిష్టతరమైన వ్యాధులకు కూడా యశోదా వైద్య బృందం చక్కటి చికిత్సను, పరిష్కారాలను అందజేస్తోందని యశోదా హాస్పిటల్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యునిట్ హెడ్ కె.శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, డాక్టర్, నుసావత్ కిషన్, జిఎం శ్రీనివాస్, వాస కిరణ్, వెంకటేష్, జితేందర్, రాజశేఖర్, చిదుర తెలిపారు.

# నేడు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి మందకృష్ణ మాదిగ రాక

లక్ష డప్పుల,వెయ్యి గొంతుల మహా ప్రదర్శన సన్నాహక సమావేశం
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నేడు లక్ష డప్పుల,వెయ్యి గొంతుల మహా ప్రదర్శన సన్నాహక సమావేశాన్ని మందకృష్ణ మాదిగ విచ్చేయుచున్నారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి మాదిగ, మాదిగ ఉపకులాల నాయకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. హైదరాబాద్ లో ఫిబ్రవరి 7న జరిగే ఎస్సీ వర్గీకరణ అమలు కోసం లక్ష డప్పుల, వెయ్యి గొంతుల కార్యక్రమానికి భారీగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంద వెంకటయ్య మాదిగ,కడం బుచ్చయ్య మాదిగ, శంకర్ మాదిగ,తాడం గోపాల్ మాదిగ,పుల్లగూర వెంకటయ్య మాదిగ,ఉల్పర శ్రీరాములు,బుద్ధుల మల్లయ్య మాదిగ,కొంకి విజయ్ మాదిగ,అంతటి రామకృష్ణ మాదిగ,ముడి తిరుపతయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సునీత రెడ్డిని విమర్శించే హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదు.

మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వెల్లడించారు.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 29:



ప్రజలచే ఎన్నుకోబడిన నర్సాపూర్ మహిళ ఎమ్మెల్యే అని చూడకుండా ప్రభుత్వ హామీలు నెరవేర్చడం చేతగాని కాంగ్రెస్ నాయకులు అధికారిక కార్యక్రమాలలో ప్రోటోకాల్ ఉల్లంఘిస్తూ ఎమ్మెల్యే గౌరవానికి భంగం కలిగిస్తున్నారని అన్నారు.ప్రభుత్వ కార్యక్రమాలను పార్టీ సభలుగా మారుస్తున్నారని విమర్శించారు. గ్రామాలలో స్థానిక సంస్థల ఎలక్షన్ కోసమే ప్రభుత్వం పథకాల ఆశ చూపుతుందని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసమే నాలుగు పథకాలు అంటూ మండలానికి ఒక్క గ్రామానికి మాత్రమే ఇవ్వడం సిగ్గుచేటు కాంగ్రెస్ నాయకులకు దమ్ముంటే అన్ని గ్రామాల ప్రజలకు అర్హులైన వారందరికీ పథకాలు వచ్చేలా కృషి చేయాలి.ఇకనైనా కాంగ్రెస్ నాయకులు చౌకబారు విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు. లేనిపక్షంలో స్థానిక సంస్థల ఎలక్షన్ లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. ఈ కార్యక్రమంలో రాజపేట వెంకటేష్, వరగంటి రమేష్ ,శ్రీనివాస్ యాదవ్, అర్జున్, లక్ష్మణ్, రాజు,శ్రీను,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# గద్దరన్నను అవమానించడం బాధాకరం..బండి సంజయ్ తీరు మార్చుకోవాలి..

గుండేటి ఐలయ్య యాదవ్ మాజీ చైర్మన్ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



ప్రజా యుద్ధ నౌక తెలంగాణ ప్రజల పక్షాన పోరాడిన గద్దరన్నను అవమానించడం బాధాకరమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ అన్నారు.బుధవారం మండల కేంద్రం ఓదెలలో విలేకరులతో మాట్లాడుతూ,, పద్మశ్రీ అవార్డు ఎంపికలో కేంద్ర ప్రభుత్వం తీరును వారు తప్పు పట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు గద్దరన్నను వ్యక్తిగతంగా అవమానపరిచిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తీరు మార్చుకోవాలని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు తెలంగాణ ఏర్పాటులో పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా అంటూ గాయంతో ప్రజలు లేపిన గద్దరన్నకు తెలంగాణ ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటారని రానున్న రోజుల్లో గద్దర్ కు కేంద్ర ప్రభుత్వం అవార్డును కచ్చితంగా ఇవ్వాల్సిందనని వారు డిమాండ్ చేశారు. గద్దర్ పై వ్యాఖ్యలను కేంద్రమంత్రి బండి సంజయ్ వెంటనే వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొంగోని శ్రీనివాస్ గౌడ్, కాసరపు ఐలయ్య, నోముల మాధవరెడ్డి, జంగా రాజిరెడ్డి, రాహుల్ జొంగోని తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పథకాలు చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు.

శివంపేట ప్రజా గొంతుక న్యూస్,జనవరి 29:



మెదక్ జిల్లా.మండల కేంద్రమైన శివంపేట లో పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి మరియు శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రేవంత్ రెడ్డి గారి సర్కార్ చేస్తున్న అభివృద్ధిని చూసి భయపడి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక 10 సంవత్సరాలలో వారు చేయలేని పనులను కేవలం 14 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఇలా అయితే తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ కనుమరుగైపోతుందని భయపడి వారి పార్టీ ఎమ్మెల్యే సునీత రెడ్డి మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలను అయోమయానికి గురి చేస్తూ పొంతన లేని మాటలు మాట్లాడుతూ మా నాయకుల పైన వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారు నిజాం ప్రభుత్వంలో రజాకారుల లాగా దాడులు చేస్తాం తిరగనివ్వం అని బెదిరిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు గాని కార్యకర్తలు గాని చేతులు ముడుచుకొని కూర్చోరని ఈ సందర్భంగా హెచ్చరించారు ఒకసారి ప్రజలు వద్దని చీకొట్టిన ఇంకా వారి తీరు మార్చుకోవడం లేదని ఎద్దేవా చేశారు ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వంపై లేనిపోని చిల్లర మాటలు మాట్లాడుతూ ఇష్టానుసారంగా మాట్లాడితే మాత్రం మీ అంతు చూస్తాం ఖబర్దార్ అని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో శివంపేట మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ రవి నాయక్, శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్,బిజిలిపురం సత్తయ్య,కమలయ్య గారి వెంకటేష్, డి.కృష్ణ ,బలవంత రెడ్డి,నాగభూషణం,ప్రభు లింగంగౌడ్, మెతుకు మల్లేష్,ఈసారపు రాజు గౌడ్,శ్రీనివాస్ గౌడ్,సరిగారి నారాయణ,లస్కర్ ఆంజనేయులు,నారాయణ గారి యాదగిరి,మహమ్మద్ షబ్బీర్,బొట్టు కృష్ణ, మణికంఠ గౌడ్,సల్మాన్,నిశాంత్ తదితరులు పాల్గొన్నారు

# మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (జనవరి 29)



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామంలో మాజీ సర్పంచ్ గోలి నారాయణ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ నారాయణరెడ్డి చిత్రపటానికి మూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణరెడ్డి మృతి చాలా బాధాకరం ఎక్కడున్నా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన సేవలను కొప్పుల గ్రామ ప్రజలుకు చిరస్థాయిగా తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రజలందరికీ కాలభైరవ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నాను

ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ప్రజా గొంతుక ఉప్పల్ నియోజకవర్గం



29 జనవరి 2025 ప్రజా గొంతుక ఉప్పల్ నియోజకవర్గం లోని ఉప్పల్ భగవత్ నందు కాలభైరవ స్వామి ఆలయానికి అమావాస్య సందర్భంగా ముఖ్యఅతిథిగా స్థానిక ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కాలభైరవ స్వామి దర్శించి ఆశీస్సులు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రజలందరికీ కాలభైరవ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆ స్వామివారిని ప్రార్థించాను అన్నారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు లక్ష్మారెడ్డి అందించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ లీడర్లు మహేందర్ అన్న బాలకృష్ణ,మాస శేఖర్ జిట్ట కిషోర్ ,నిరంజన్ సుక్క కిరణ్ మస్తాన్ తో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది

# ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం తో దూళికట్ట గ్రామంలో స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బాసంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరగబోయే లక్ష డప్పు లు వేయి గొంతులో కార్యక్రమానికి ప్రతి ఇంటి నుంచి ఒక్క డప్పు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఎమ్మార్పీఎస్ మండల వైస్ ప్రెసిడెంట్ సది, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు రమేష్, వైస్ ప్రెసిడెంట్ విజయ్ వంశీ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అజంజాహి కార్మికుల భావన స్థలాన్ని కాపాడాలని,కబ్జాకోరులకు సహకరించిన మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి



మాజీ మంత్రి,ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):అజంజాహి కార్మికుల భవన స్థలాన్ని కాపాడాలని,కబ్జాకోరులకు సహకరించిన మునిసిపల్ అధికారులపై చర్యలు తీసుకువాలని ఈ రోజు జరిగిన మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో మాజీ మంత్రి,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య డిమాండ్ చేసారు.అజంజాహి మిల్ కార్మికుల స్థలం ముమ్మాటికీ కార్మికులదే అని జిల్లాలో ప్రతి ఒక్కరికి ఈ విషయం తెలుసని,కానీ తప్పుడు పత్రాలు సృష్టించి వాటి ద్వారా మునిసిపల్ అనుమతి పోంది కార్మికుల భవనాన్ని నేలమట్టం చేయడం దారుణమని పేర్కొన్నారు.తప్పుడుదారిలో అనుమతినిచ్చిన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని,కార్మికుల స్థలాన్ని పరిరక్షంచాలని డిమాండ్ చేసారు.

# భగలాముఖి ఆలయంలో అమావాస్య ప్రత్యేక పూజలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 29:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా అత్యంత శక్తిపీఠంగా పేరుగాంచిన భగలాముఖి శక్తిపీఠ ఆలయం నిర్మించడం జరిగింది. వివిధ రాష్ట్రాల నుండి పీఠాధిపతులు ప్రముఖులు పెద్ద ఎత్తున, భగలాముఖి శక్తిపీఠ అమ్మవారిని దర్శించుకోవడానికి పౌర్ణమి అమావాస్య రోజున భారీ సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు వందలాదిగా విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులవుతున్నారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు ఆలయ ప్రధాన పూజారి శ్రీ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు,హెూమం, మహామంత్ర హవనం వైభవ వేతంగా నిర్వహించడం జరిగింది. ఆలయ స్థలదాత పబ్బ రమేష్ స్వరూప, మహేష్ గుప్త స్వాతి దంపతుల ఆధ్వర్యంలో పబ్బ అంజయ్య రామవ్వ జ్ఞాపకార్థం ప్రతి అమావాస్య పర్వదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి ఉత్సవాలు

ప్రజా గొంతుక పెబ్బేరు:



పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రతి సంవత్సరం వైభవంగా జరుపుకునే శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఉత్సవాల సందర్భంగా జాతీయ బండలాగు ఎద్దుల పోటీలను పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఈరోజు బుధవారం జాతీయ బండలాగుడు పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పెబ్బేరు పట్టణ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్, మాజీ వైస్ చైర్మన్ కర్రె స్వామి, పెబ్బేరు పట్టణ మండల రైతు సంఘం సభ్యులు ఇట్టి కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ నిధి బకాయిలను పూర్తిగా చెల్లించాలి... అదనపు కలెక్టర్ అరుణ శ్రీ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



స్త్రీ నిధి బకాయిలను పూర్తిగా చెల్లించి రుణాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో మెప్మాలోని స్త్రీ నిధి లో అత్యల్ప ప్రగతి కలిగిన రిసోర్స్ పర్సన్ ను సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ మాట్లాడుతూ,,మహిళా సమాఖ్యలలో దీర్ఘకాలంగా బకాయిలు ఉన్న కమ్యూనిటీ ఆర్గనైజర్స్, రిసోర్స్ పర్సన్ లను సమీక్ష చేసి బకాయిలు పూర్తిగా కట్టించాలని అన్నారు. సమీక్షకు హాజరు కాని రిసోర్స్ పర్సన్స్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రికవరీలలో అవకతవకలు జరిగితే క్రిమినల్ కేసులు పెట్టాలని స్పష్టం చేశారు.ప్రతి ఒక్క సమాఖ్య, రిసోర్స్ పర్సన్ వారి బకాయిలను పూర్తిగా చెల్లించి స్త్రీ నిధి రుణాలు వినియోగించుకునేలా రుణ ప్రణాళికను తయారు చేసుకోవాలని అన్నారు. మహిళా శక్తిలో భాగంగా లోన్ బీమా ప్రమాద బీమాలలో నమోదైన క్లెయిమ్ లను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు.మహిళా శక్తిలో భాగంగా కొత్త యూనిట్ లను నెలకొల్పాలని అన్నారు. సంఘాలలో లేని సభ్యులను సంఘాలలో చేర్చి కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ.పి సంపత్, డి.ఎం.సీ డి సతీష్ బాబు, శ్రీనిధి రీజనల్ మేనేజర్లు, రిసోర్స్ పర్సన్స్ , తదితరులు పాల్గొన్నారు

# నేరాలపైఅవగాహనసదస్సు

ప్రజా గొంతుక: పెబ్బేరు



మండలం బునాదిపురం గ్రామంలో నేరాల అవగాహన సదస్సు సీసీ కెమెరాల ఏర్పాటు గురించి అవగాహన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెబ్బేరు మండల ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి సార్ గ్రామ పోలీస్ ఆఫీసర్ విజయ్ సార్ పాల్గొని నేరాలపై సీసీ కెమెరాల అవసరం గూర్చి మా గ్రామస్తులకు పలు సూచనలు ఇస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మా గ్రామ నాయకులు ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ సిబ్బంది ఉద్యోగుల నిరసన కార్యక్రమం

ఉపాధి హామీ సిబ్బంది వేతనాలు వెంటనే విడుదల చేయాలి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జనవరి 29:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ఉపాధి హామీ సిబ్బంది నిరసన కార్యక్రమం నిర్వహించారు. మూడు నెలల నుంచి జీతం లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కుటుంబ పోషణ నిర్వహించడానికి చాలా క్లిష్ట పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఉపాధి హామీ సిబ్బంది తెలిపారు. తక్షణమే ప్రభుత్వం మూడు నెలల జీతాలు వెంటనే విడుదల చేయాలని, ప్రతి నెల ఒకటో తారీకు జీతాలు చెల్లించే విధంగా ప్రభుత్వం దృష్టికి ఉన్నతాధికారులు తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు.

# మహిళ రక్షణ మా ప్రధాన లక్ష్యం. సీసీ కెమెరాలు సెక్యూరిటీ గార్డు తప్పనిసరి

మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్.

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా బుధవారం



రామగుండం కమిషనర్ యం.శ్రీనివాస్ ఐ.పి.యస్. ఆదేశాలతో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ప్రభుత్వ మహిళా కళాశాలల ప్రిన్సిపాళ్లు, బాలికల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ ప్రైవేట్ బాలికల, మహిళా వసతి గృహాల వార్డెన్ ల సమావేశములో హాస్టల్ లలో తీసుకోవాల్సిన భద్రతా పరమైన చర్యల గురించి, సి.సి.టి.వి., కెమెరా ల ప్రాముఖ్యత గురించి, సెక్యూరిటీ గార్డ్స్ ఏర్పాటు గురించి వివరంగా చర్చించి తగు సూచనలు, ఆదేశాలు ఇవ్వడం జరిగినది. మహిళా కళాశాలల ప్రిన్సిపాళ్లు, బాలికల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, బాలికల మరియు మహిళల హాస్టల్ వార్డెన్ లకు సూచనలు ఇస్తూ, హాస్టల్ యాజమాన్యం తమ హాస్టల్ లో తప్పనిసరిగా సి.సి.టి.వి.కెమెరాలు 30 రోజుల నిలివిడి సామర్థ్యం కలిగినవి, రిసెప్షన్, కారిడార్, నలువైపులా పరిసరాలు క్షుణ్ణంగా కనిపించే విధంగా బిగించు కోవాలని, హాస్టల్ పరిసరాలు వెలుతురు కలిగి ఉండాలని, హాస్టల్ లో పనిచేస్తున్న సిబ్బంది యొక్క పూర్తి సమాచారం కలిగి ఉండాలని తెలియపరచడం జరిగినది. అదే విధంగా బాలికలయొక్క ప్రవర్తన, వారి కదలికలు గమనిస్తూ వారితో ప్రేమగా మనసువిప్పి మాట్లాడి వారి మానసిక ప్రవర్తనను గమనించి వారికి ఏవైనా ఇబ్బంధులు ఎదురైనచో తల్లి తండ్రి దృష్టికి తీసుకువెళ్లడం లేదా ఏదైనా ఇబ్బందికరమైన, ప్రమాదకరమైన పరిస్థితి ఉంటే, హాస్టల్స్, వసతి గృహల ప్రాంతం లో ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన, ఇబ్బందులకీ గురిచేస్తున్నారనే సమాచారం ఉన్నా వెంటనే పోలీస్ వారి దృష్టి కి తెచ్చినచో తగు చర్యలు తీసుకోబడునని పేర్కొన్నారు ఈ సమావేశం లో మంచిర్యాల ఎ.సి.పి. ఆర్ ప్రకాష్ సీఐ ప్రమోదరావు షీ టీం ఇన్చార్జి హేమ పాల్గొన్నారు




# వాల్మీకి ఆవాసానికి ఒకరోజు నిర్వహణ ఖర్చుని అందించిన దంపతులు

ప్రజాగొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన అంబల్ల రాజేందర్ రెడ్డి సవితారెడ్డి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా జగిత్యాల వాల్మీకి ఆవాసానికి దంపతులు ఒకరోజు నిర్వహణ ఖర్చు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆవాస సహ కోసాధికారి ఎలగందుల కైలాసం తదితరులు పాల్గొన్నారు

# క్రికెట్ టోర్నమెంట్ కు సమ్మాన్ కార్యక్రమంలో బుసిరెడ్డి ఫౌండేషన్ ద్వారా క్రీడాకారులకు అన్నదానం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్ :నాగార్జున సాగర్ నియోజక వర్గం : జనవరి:29




నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, అనుముల మండలం, శ్రీనాథపురం గ్రామం,వేదాంత ఇంటర్నేషనల్ స్కూల్ నందు ప్రతి సంవత్సరం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి పంచాయతీ కార్యదర్శులు.అలాగే యన్ పి ఎల్ -4 ఈ సంవత్సరం నిర్వహిస్తున్నాం అని బుసిరెడ్డి పాండురంగారెడ్డి కి తెలియజేసిన నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పంచాయతీ కార్యదర్శుల సంఘం సభ్యులు.పాండురంగారెడ్డి ముఖ్య అతిథిగా రావాలని పంచాయతీ కార్యదర్శులు కోరడం జరిగింది.ఫిబ్రవరి 2వ తారీఖున బహుమతుల ప్రదానోత్సవానికి తప్పకుండా హాజరై అందజేస్తానని బుసిరెడ్డి పాండురంగారెడ్డి పిలుపునిచ్చారు. క్రీడాకారులకు సమ్మాన్ కార్యక్రమంలో భాగంగా బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఘనపురం నిరంజన్ -రాష్ట్ర కోశాధికారి(టి పి ఎస్ సి ఎఫ్),యస్.కె ఖాసీం-జిల్లా అధ్యక్షులు, నల్గొండ,జి.సతీష్-జిల్లా కార్యదర్శి, నల్గొండ,వర్త్య రమేష్,అనుముల కోటేష్ మరియు పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు...

# ఎం.జీ.ఎం.(పి.పీ.యూనిట్)ను పరిశీలించిన డి.ఐ.ఓ.డాక్టర్.ఐ.ప్రకాశ్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):



వరంగల్ ఎం.జీ.ఎం.హాస్పిటల్ అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ (పీ.పీ.యూనిట్)ను వ్యాక్సినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన వరంగల్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్.ఐ.ప్రకాశ్.ఎం.జీ.ఎం.లో వ్యాధి నిరోధక టీకాలు నిల్వ చేసే కోల్డ్ చైన్ సిస్టంను రికార్డులు పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్.ఐ.ప్రకాష్ మాట్లాడుతూ ....ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని సిబ్బందికి తెలియజేశారు.ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత పాటించాలని,సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరాల పట్ల ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని,చలి తీవ్రత ఎక్కువగా ఉందని ఇలాంటి సమయంలో బయట తిరుగడం మంచిది కాదని తగు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విద్యాసాగర్,ఏ.ఎన్.ఎం.లక్ష్మీబాయి,రామ రాజేష్ ఖన్నా మరియు తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ కార్యాలయంలో కంటి పరీక్ష శిబిరం...

ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :




జిల్లాలోని రవాణా శాఖ కార్యాలయంలో కంటి పరీక్ష వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి తెలిపారు.బుధవారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లా వైద్యారోగశాఖ అధికారి ఆదేశాల మేరకు వైద్య అధికారులు జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు.రవాణా శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమిటీ పరీక్ష శిబిరంలో వైద్య సిబ్బంది పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో 60 మందికి సాధారణ వైద్య పరీక్షలు, 51 మందికి కంటి పరీక్షలు నిర్వహించే 39 మంది దృష్టి దోషాలను గుర్తించి కంటి అద్దాలకు సిఫార్సు చేశారు, టెరిజీయం కు మరో ఇద్దరిని సిఫార్సు చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ,ఆప్తాల్మిక్ అధికారులు అజయ్ కుమార్, సమ్మయ్య, నర్సింగ్ అధికారి షర్మిల, ఆర్డీవో రంగారావు సిఐ. ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సిఐ.అనిల్ కుమార్ ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోతరాజు.నాగేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కలివేరు గ్రామం గుట్ట మీద వెలసిన ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో గ్రామ పాలకులు పోతరాజు స్వామి నాగేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఈరోజు గణపతి పూజ పుణ్యాహవాచనం అంకురారోపణ అగ్ని ప్రతిష్ట కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్తులు వేద పండితులు రాఘవ శర్మ ఆధ్వర్యంలో భీష్మాచార్యులు వినోదాచార్యులు కార్యక్రమాన్ని దగ్గర ఉండి జరిపించారు.

# ఉచిత పశు వైద్య శిబిరం రైతులు సద్వినియోగం చేసుకోవాలి

వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



బుధవారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ,వర్ధన్నపేట ఆధ్వర్యంలో మహబూబ్నగర్ గ్రామం, రాయపర్తి మండలం నందు ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేయనైనది.ఈ కార్యక్రమంను వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య ప్రారంభించారు.ఈ కార్యక్రమంను ఉద్దేశించి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ....వర్ధన్నపేట మార్కెట్ పరిధిలో మూడు మండలాలు కలవు ఈ మూడు మండలాల్లో ఏదైనా ఒక గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసుకొనుటకు గాను బడ్జెట్ కెటాయించనైనదని, ఇప్పటికే ఐలోని మరియు రాయపర్తి మండలంలో పరిశుభ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనైనది మిగిలిన వర్ధన్నపేట మండలంలో త్వరలో పశు వైద్య శిబిరం ఏర్పాటు చేస్తానని రైతులను ఇట్టి దానిని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేసినారు. మిగిలిన రెండు మండలాల్లో త్వరలోనే పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని.రైతులు ఇట్టి దానిని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమంలో పుల్లూరు దామోదర్ సభ్యులు,ఎండి ఖాజామియా సభ్యులు,ఎద్దు శీను సభ్యులు,నానో నాయక్ సభ్యులు,డాక్టర్ వి.శృతి రాయపర్తి,డాక్టర్ ఎం.రాజేందర్ వర్ధన్నపేట,డాక్టర్ జి.సుధారాణి పెరిక వేడు,గోపాలమిత్ర సిబ్బంది,మార్కెట్ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మాఘమాస పర్వదినం సందర్భంగా బుగ్గ రామేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జనవరి 29 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం,గుండ్లపల్లి గ్రామంలో, మగమమాస్య పురస్కరించుకొని ప్రసిద్ధి గాంచిన బుగ్గ రమేశ్వర్ స్వామి దర్శనం గ్రామ ప్రజలు చేసుకోవడం జరిగింది.అదే విధంగా గుండ్లపల్లి, దొంతి గ్రామ ప్రజలు వనభోజనాలుకు వెళ్లడం ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తుంది.ఈ గుడి కీ కొన్ని సంత్సరాలు క్రితం అనేకమైన పూజలు చేసేవారు అదే విధంగా గుడిని దాతల సహకారముతో అభివృద్ధి పరచాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. రాబోవు తరాలకు ప్రాచీన దేవాలయాల ప్రాముఖ్యతను తెలుపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామ కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకుడు ఎల్కంటి వినోద్ కుమార్ అన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 29 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం,దొంతి గ్రామానికి చెందిన షఫీ ఉద్దీన్ కి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు. వైద్యం చేసుకున్న షఫీ సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా 12,500 రూపాయల నిధులు మంజూరయ్యాయి. బుధవారం రోజు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు.




# నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్పటి అశోక్ కుమార్
ప్రజాగొంతుక,చౌడాపూర్:

చౌడాపూర్ మండలం మాక్తా వేంకటాపూర్ తండాకు చెందిన లబ్ధిదారులు చిన్నబాయి రూ.18500 ,లక్ష్మణ్ రూ.10500..ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరయ్యాయి.ఇందుకు సంబంధించిన చెక్కులని చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం రోజున లబ్దిదారుల ఇంటికి వెళ్లి అందించడం జరిగింది.ఈ సందర్బంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పేదలకు మెరుగైన వైద్యం అందుతుంది.కష్టాలలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు.ప్రభుత్వం అందజేసే సాయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లోమాజీ సర్పంచ్ వెంకట్,పంచాయతీ కార్యదర్శి మహేష్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిల్యా నాయక్,సీనియర్ నాయకులు రామారావు,నుర్య నాయక్, లాలూ,బాలరాజు,గుండ్య నాయక్,అనిల్,గోగ్య నాయక్ గ్రామ పెద్దలు కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు కెజివిల్ ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి





ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన రైతు ఇద్దం నవీన్ రెడ్డి(27) తన స్వంత పొలంలో వరి నాట్ల కోసం సాయంకాలం పొలం దున్నుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి అందులో ఇరుకొన్ని మరణించడం జరిగిందని స్థానికులు తెలిపారు అతనికి భార్య ,ఒక కుమారుడు ఒక కూతురు ఇద్దరు పిల్లలు 5 సంవత్సరాల లోపు వారు నవీన్ రెడ్డి తండ్రి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న నవీన్ రెడ్డి కూడా మృతి చెందడంతో కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి అని స్థానికులు తెలిపారు పోలీసులు విచారిస్తున్నారు.

# లక్ష డప్పుల,వెయ్యి గొంతుకల కార్యక్రమన్ని విజయవంతం చేద్దాం...

మండల అంబేద్కర్ సంఘల ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్
ప్రజాగొంతుక,చౌడాపూర్:



మండల అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్ బుధవారం రోజున ఓ ప్రకటన లో మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ను అమలు చేయాలని మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కార్యక్రమంలో ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చంకన డప్పు వేసుకొని ఫిబ్రవరి 7న హైదరాబాద్ తరలి రావాలని పిలుపునిచ్చారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజికంగా,ఆర్థికంగా,రాజకీయంగా,అంటరానితనంతో బాధపడుతున్న కులాలను షెడ్యూల్ కులాలుగా రాజ్యాంగంలో పొందుపరిచి షెడ్యూల్ కులాలలో ఉన్న 59 కులాలు అభివృద్ధి చెందాలని విద్యా,ఉపాధి,రాజకీయ రంగాలలో రిజర్వేషన్లను కల్పించడం జరిగింది.అలాంటి రిజర్వేషన్ ఫలాలు షెడ్యూల్ కులాలలోని ఒక కులానికి పరిమితమవుతున్న నేపథ్యంలో రిజర్వేషన్ ఫలాలు షెడ్యూల్ కులాలలోని అన్ని కులాలకు జనాభా ప్రాతిపదికన అందాలనే సామాజిక న్యాయం కొరకు ఎస్సీ వర్గీకరణ చేయాలని గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నిరంతర పోరాటం చేయడం జరిగింది.నిరంతర పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ అనేది సామాజిక న్యాయం అని చెప్పి సుప్రీంకోర్టు రాష్ట్రాలు వర్గీకరణను అమలు చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం జరిగింది.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంగా ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చంకన డప్పు వేసుకొని హైదరాబాదు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోస్గి కుమార్ కోరడం జరిగింది.

# బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జనవరి 29:



మెదక్ జిల్లా. శివంపేట మండల భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు నారాయణ గారి వినోద్ కుమార్ మండల పార్టీ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందు దొందేనని విమర్శించారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు కి దక్కుతుందని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సర కాలం గడుస్తున్నా కానీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ఏది ఏమైనప్పటికీ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో పార్టీ బలోపేతానికి, ఎన్నికల్లో అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వినోద్ కుమార్ తెలిపారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం స్కామ్ లేని పథకాలు లేవు. కానీ బిజెపి పార్టీ ప్రజల పక్షాన ఉంటూ సేవలు చేస్తుంది. బిజెపి చెప్పిందే చేస్తుంది చేసేదే చెబుతుంది.రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని అన్నారు.



# పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నందుకు మందకృష్ణ మాదిగ కి శుభాకాంక్షలు

ప్రజా గొంతుక /షాద్ నగర్

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకి పద్మశ్రీ పురస్కారం లభించిన సందర్భంగా మాదిగ సమాజం అంతటా ఆనందోత్సాహాలు వ్యక్తమయ్యాయి.ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహని ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నాయకులు, మాదిగ సంఘ పెద్దలు, కార్యకర్తలు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.మందకృష్ణ మాదిగ నాయకత్వం, మాదిగ రిజర్వేషన్ల కోసం సాగించిన పోరాటం, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు గుర్తింపు పొందడమే ఈ అవార్డు అనీ నేతలు అభిప్రాయపడ్డారు. మాదిగ హక్కుల కోసం చేసిన కృషికి ఇది గౌరవ సూచక మైలురాయి అని అభివర్ణించారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నాయకులు, మాదిగ సంఘ పెద్దలు, కార్యకర్తలు, జిల్లా స్థాయి నాయకత్వం, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి లేక మద్యం,మత్తుకుబానిసఅవుతున్నయువత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్ ,జనవరి 29:

మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని పలు గ్రామాలలో అధిక సంఖ్యలో యువకుల జనాభా ఉంది.ఇందులో చాలామంది విద్యాభ్యాసం మధ్యలో ఆపేసి, కొందరు విద్యాభ్యాసం పూర్తి చేసి మరికొందరు కాలాన్ని వృధా చేస్తూ మద్యం మత్తుకు బానిసవుతున్నారు. శివంపేట మండల కేంద్రంలో ఎలాంటి ఉపాధి అవకాశానికి వీలుగా ఎలాంటి కంపెనీలు లేకపోవడం ఇందుకు గల ముఖ్య కారణం,పరిశ్రమలలో పనిచేసేవారు పట్టణ ప్రాంతాలకు వెళ్లాల్సి కొందరి యువకులు ఉపాధి అవకాశం కోసం వెళ్తున్నారు. ఇందులో భాగంగా వారు 40 నుంచి 50 కిలోమీటర్లు ప్రయాణం చేయవలసి ఉంటుంది ఈ ప్రయాణంలో చాలామంది తీవ్ర గాయాలై కొన్ని సందర్భాల్లో చని పోవడం కూడా జరిగింది. యువకులను పెడదారి పడుతున్నారని తల్లిదండ్రులు మందలించడానికి భయపడుతున్నారు. ఈ మధ్య చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్య చేసుకుంటున్నారని వారు ఏమి చేసినా తల్లిదండ్రులు మందలించడం లేదు.ఇది ఇలా ఉంటే యువకులు ఉపాధి లేక సమయాన్ని వృధా చేస్తుంటే వారి ఇంట్లోని మహిళలు చాలావరకు పట్టణ ప్రాంతాలలో ఉదయం 8 గంటలకే ఆటోలో ఉపాధి కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్తున్నారు.ఇది చాలా రోజుల నుంచి జరుగుతున్న ఏ రాజకీయ నాయకులు శివంపేట మండల కేంద్రంలో ఒక పరిశ్రమ తీసుక రావాడానికి కూడా కృషి చేయడం లేదు.ఎన్నికల సమయంలో పరిశ్రమలు తీసుకువస్తాం యువకులకు, మహిళలకు ఉపాధి ఇప్పిస్తాం అని మాట ఇస్తున్నారు తీరా ఎన్నికలు అయిపోయిన తర్వాత ఎవరు కూడా ఉపాధి గురించి ఆలోచించడం లేదు.ఇప్పటికైనా రాజకీయ నాయకులు యువతను మహిళలను దృష్టిలో ఉంచుకొని ఉపాధి అవకాశాన్ని కలిగిస్తే వారికి చాలా మంచి చేసిన వారు అవుతారనీ చాలామంది అభిప్రాయపడుతున్నారు.కొంతమంది యువకులు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఉచిత పథకాలు పేరుతో ప్రజలను మభ్య పెట్టడం కంటే ఉపాధి కల్పిస్తే ప్రజల యొక్క జీవన స్థితిగతులు మెరుగుపడతాయని కొందరు అభిప్రాయపడుతున్నారు.

# తెలంగాణ రాష్ట్రం కోసం ప్రతీ ఒక్కరిని కదిలించిన వ్యక్తి గద్దర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలి.బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలి.తెలంగాణా ఉద్యమం లో బండి పాత్ర ఏంటో చెప్పాలి.బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్.డిమాండ్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తెలంగాణ కోసం అలుపెరగని పోరాటం చేసిన ప్రజాయుద్ద నౌక గద్దర్ పై తప్పుడు వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ వెంటనే వెనక్కి తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షుడు కొండా కౌశిక్ డిమాండ్ చేశారు.బీజేపీ భావజాలం ఉన్న వ్యక్తులకే కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇస్తుందన్నట్లుగా బండి సంజయ్ వ్యాఖ్యలు వున్నాయని ఇది రాష్ట్రపతిని,ప్రధానమంత్రిని అవమానించడమే అన్నారు.ఆర్ఎస్ఎస్,బీజేపీ భావజాలం ఉన్న వారికే పద్మ అవార్డులు ఇవ్వాలని రాజ్యాంగంలో వుందా అని ఆయన నిలదీశారు.రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధంగా వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ ను కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.నిష్పక్షపాతంగా ఇవ్వాల్సిన అవార్డులు సంజయ్ వ్యాఖ్యల వల్ల మోదీ ప్రభుత్వాన్ని దిగ్గజార్చినట్లుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర కోసం ప్రతీఒక్కరినీ కదిలించిన వ్యక్తి గద్దర్ అని,తెలంగాణ ఉద్యమంలో బండి పాత్ర ఎంటో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర మంత్రి స్థాయిని మరిచి గద్దర్ పై వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ ను కేంద్ర మంత్రి పదవి నుండి రాష్ట్రప్రతి తొలగించాలని బుధవారం ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# గద్దర్ పై కపట ప్రేమ చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

బిజెపినర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్
ప్రజా ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట





నర్సంపేట పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం దగ్గర భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో నిన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మొండి వైఖరితో, అసమర్థ పాలనతో నిన్న కేంద్ర హోం సహాయక శాఖ మంత్రివర్యులు, భారతీయ జనతా పార్టీ నాయకులు బండి సంజయ్ కుమార్ గారి దిష్టిబొమ్మను దహనం చెయ్యగ దాని నిరసిస్తూ వారి మొండి వైఖరిని ఎండగడుతూ ఈరోజు నిరసన వ్యక్తం చేసి అలాగే కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు 66 అబద్ధాల హామీలతో గద్దెనెక్కి ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ కృషి చేస్తే దానికి కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డు ఎంపిక చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం జీర్ణించుకోలేక పోతున్నారు అన్ని తెలియచేశారు, పుట్టినప్పటి నుండి చచ్చే వరకు ఓటు వేయని వ్యక్తి అలాగే ప్రజాస్వామ్యంతో నడిచే దేశంలో ఉంటూ ప్రజాస్వామ్యాన్ని నమ్మని వ్యక్తి గద్దర్ కు పద్మశ్రీ ఇవ్వబోమని తెలియజేసిన బండి సంజయ్ గారి దిష్టి బొమ్మను దహనం చేయడం సిగ్గుచేటు అని అలాగే గద్దర్ మీద వున్న 35 కేసులు కాంగ్రెస్ పార్టీ పెట్టినవే అని ఇది కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనమని తెలియజేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తన మొండి వైఖరిని మార్చుకుని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేని యెడల ప్రజల తరఫున నిలబడుతూ రాబోయే రోజుల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తామని నిరసన కార్యక్రమాలను ఉద్రిక్తం చేస్తామని భారతీయ జనతా పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు రవీందర్ సింగ్ (చిన్న),నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేడ్కర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదుర రాజేందర్ ఖానాపూర్ మండల అధ్యక్షులు రాధారపు అశోక్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్, దుంక దువ్వ రంజిత్, బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు సూత్రపు సరిత, జిల్లా యువ మోర్చా నాయకులు, నర్సంపేట నియోజకవర్గ బిజెపి నాయకులు, సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గొర్రెల కాపరుల సమస్యలను పరిష్కరించడంలో జిఎంపిఎస్ మంచి కృషిజాయింట్ డైరెక్టర్ బాలకృష్ణ.

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



గొర్రెల కాపరుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడంలో గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘంమంచి కృషి చేస్తుందని జాయింట్ డైరెక్టర్ పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ బాలకృష్ణ అన్నారు. గ్రామంలో గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించి నూతన సంవత్సర క్యాలెండర్ను జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ అధ్యక్షతన జాయింట్ డైరెక్టర్ బాలకృష్ణ,ఎంపీడీవో,స్థానిక అధికారులతో కలిసి వారు ఆవిష్కరించారు ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ వృత్తిదారులను ఎప్పటికప్పుడు చైతన్యం చేస్తూ, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి సంఘం మంచి కృషి చేస్తుందని అభినందనలు తెలిపారు, గొర్రెల కాపరుల సమస్యలను మరింత అధ్యయనం చేసి సమస్యలను మా దృష్టికి తీసుకురావాలని వారికి సూచించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నల్ల శ్రీవాణి, డాక్టర్ మంజిలాల్, హై స్కూల్ హెచ్ఎం జయ, గ్రామ పంచాయతీ కార్యదర్శి దెబ్బేట కృష్ణమరాజు, గ్రామ పశు వైద్యాధికారి డాక్టర్ రాధిక, మల్లారెడ్డి,కృష్ణవేణి గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం మండల కార్యదర్శి జక్క రవి, ప్రవీణ్ కుమార్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరగని పోరాటయోధుడుముంద కృష్ణ

జీవితమంత పోరాటాలే పలించిన పద్మ శ్రీ అవార్డు హర్షం వ్యక్తం చేసిన దండోరా జాతిజనులుమాదిగల జాతి కొరకు అలుపెరగని పోరాటయోధుడుఎస్సి వర్గీకరణనే లక్ష్యంగా పోరాటం చేసి నడుంబిగించిన ఉద్యమ దీవిమంద కృష్ణ మాదిగకు 2025 సంవత్సరానికి గాను కేంద్రం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ అవార్డును ప్రకటించడం గొప్ప విషయంజిల్లా ఎమ్మార్పిఎస్ వర్కింగ్ కమిటీ మెంబర్ నాగని వెంకట్ రాములు మాదిగ

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో జిల్లా ఎమ్మార్పిఎస్ వర్కింగ్ కమిటీ మెంబర్ నాగని వెంకట్ రాములు మాదిగ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు.మంద కృష్ణ మాదిగకు దేశంలోనే నాలుగో అత్యున్నత పురస్కారం అయిన పద్మ శ్రీ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.గత 30 ఏళ్లుగా దళితుల కొరకు ఉద్యమాలు చేస్తూ మాదిగలనంతా ఏకతాటిపైకి తెచ్చి,ఎస్సీ వర్గీకరణ కొరకు అలుపెరుగని పోరాటం చేస్తున్న మాదిగల ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగకు అరుదైన గౌరవం దక్కిందని కొనియాడారు.తన జీవితమంతా పోరాటాలు చేస్తూనే మాదిగ జాతిని ఏకతాటిపైకి తీసుకువచ్చిన మహోన్నత మార్గదర్శి మందకృష్ణ అని అన్నారు.ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ జాతి మనుగడకు అహర్నిశలు కృషి చేసి,14 మంది యువకులతో ప్రారంభమైన దండోరా.ఒక చిన్న గ్రామం ఈదుమూడి,ప్రకాశం జిల్లా నుండి మొదలై రాష్ట్రంలో ఉన్న ప్రతి మాదిగ గూడెంలో దండోరా జెండా ఎగిరే విధంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (యం.అర్.పి.ఎస్)ను ఏర్పాటు చేసి తన జాతి జనుల కొరకు కృషి చేసిందని అన్నారు.మంద కృష్ణ మాదిగ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎస్సి రిజర్వేషన్స్ అన్ని కూడా పెద్ద మొత్తంలో ఒక సామాజిక వర్గం అనుభావిస్తుందని మిగతా సామాజిక వర్గాలైన మాదిగ,మాదిగ ఉప కులాలు విద్య, ఉద్యోగ,రాజకీయ,ఆర్థిక సామజిక అంశాలలో స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 50 ఏండ్ల అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న కులం మాదిగ కులం అని చెపుతూ మాకు కూడా అన్ని రంగాలలో సమానమైన హక్కులు,అవకాశాలు కావాలంటూ నినదిస్తూ ముందుకు రావడం జరిగిందని పేర్కొన్నారు.దానికి గాను మంద కృష్ణ మాదిగ కు 2025 సంవత్సరానికి గాను కేంద్రం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన పద్మశ్రీ అవార్డును ప్రకటించడం గొప్ప విషయం అన్నారు.అదేవిధంగా ఎస్సి వర్గీకరణ జరుగాలని,తన మాదిగ బిడ్డలకు కొరకు సుదీర్ఘకాలం ఉద్యమం చేశారని తెలిపారు.మాదిగ జాతి కొరకు ఆయన చేసిన పోరాట ఫలితంగా ఎస్సి వర్గీకరణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించాయి.సామాజిక సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన ఒక దళిత ఉద్యమకారుడికి పద్మ శ్రీ అవార్డు కు ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వానికి మాదిగ జాతి పక్షాన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో మద్యం సిండికేట్ వ్యాపారులు మద్యం బెల్ట్ షాపులను ప్రతి గల్లీలోవిచ్చలవిడిగా విక్రయిస్తున్నారని మహాజన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డం సుధాకర్ రావు యువజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చింత నాగ ముత్యం ల ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం వారు లైసెన్స్ గిరిజనులకు మద్యం వ్యాపారం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని చేసే ప్రక్రియను కొందరు స్వార్థంతో ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించి లైసెన్సును అపహాస్యం చేస్తున్నారని వారు ఆరోపించారు. పిసా చట్టం ప్రకారం గ్రామ సభ ద్వారా గిరిజనులు మద్యం వ్యాపారం కొనసాగించాలని కానీ దానికి విరుద్ధంగా పిసా సభ పెట్టకుండా తీర్మానం జరగకుండా మద్యం బినామీలు రాజ్యమేలుతున్నారని వారు మండిపడ్డారు.లైసెన్స్ పొందిన గిరిజనులు మద్యం వ్యాపారం నిర్వహించట్లేదని గిరిజ నేతర అగ్రవర్ణాల ఆధిపత్య కులాల వారు మద్యం వ్యాపారాన్ని యదేచ్ఛగా చట్టాలు లేనట్లుగా వ్యవహరిస్తూ సిండికేట్ గా ఏర్పడి లక్షల కోట్ల రూపాయలు ఏజెన్సీ ప్రజల దగ్గర దండుకుంటున్నారని వారు ఆరోపించారు. పేద మధ్యతరగతి కుటుంబాల యువకులు మద్యానికి బానిసై రోడ్లమీద తాగి పడిపోతున్నారని బాధ్యత మరచి మద్యానికి బానిస అవుతున్నారని వారు అన్నారు. ఈమధ్య సిండికేట్ల వలన అనేక కుటుంబాలు వీధిన పడుతున్నాయని అంతేకాకుండా అనేక గ్యాంగ్ వారు నేరాలు-ఘోరాలకు భద్రాచలం అడ్డాగా మారటం బాధాకరమని దీనికి కారణం సిండికేట్ వ్యవహార శైలి అని వారు పేర్కొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన జిల్లా వైద్య అధికారి

ప్రజా గొంతుక గోపాల్ పేట





గోపాల్ పేట మండలం లో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య ఇమ్యునైజేషన్ అధికారిని డాక్టర్ పరిమళ గోపాల్ పేట్ పీ.హెచ్.సి పరిధిలోని అన్ని ఆరోగ్య ఉపకేంద్రాలను మరియు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాలను సందర్శించి చిన్నారులవ్యాధి నిరోధక టీకాల రికార్డులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలతో చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని క్రమం తప్పకుండా ఇమ్యునైజేషన్ షెడ్యూల్ ప్రకారం వాక్సినేషన్ వేయాలని గర్భవతులకు సమయానికి టి,టి వ్యాక్సిన్ వేయాలని చిన్నారులకు టీ.బి వ్యాది నివారణకు బీ.సీ.జీ పోలియో నివారణకు ఓపీవీ, ఐపివి కామెర్లకు హెప్.బి కంటసరిపి, కోరింత దగ్గు, ధనుర్వాతం, కామెర్లు, నిమోనియాకు పెంటా టీకా, తట్టు రూబెల్లా వ్యాధికి, ఎంఆర్, అందత్వ నివారణకు విటమిన్ ఏ అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య మరియు ఆరోగ్య ఉపకేంద్రాలలో ఇస్తున్నారని చిన్నారుల తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. ప్రతి చిన్నారికి వ్యాధిని టీకాలు సకాలంలోవేయించి భవిష్యత్తులో వచ్చే అంటు వ్యాధుల నుండి కాపాడుకోగలరని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిని డాక్టర్ కృష్ణ కుమారి, డాక్టర్ చాంద్ పాషా, జిల్లా ఇమ్యునైజేషన్ కోఆర్డినేటర్ జాలచంద్రయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సిద్దగౌడ్ , డాక్య హెచ్.ఈ.ఓ , సుచిత్ర హెచ్.ఎస్ లు , నాగమణి, కౌసల్య, చిన్నారుల తల్లి తండ్రులు పాల్గొన్నారు

ప్రజా గొంతుక

గురువారం 30 జనవరి 2025

# మొగలిగిద్ద మండలాన్ని ఏర్పాటు చేస్తే స్వాగతిస్తాం ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి

మండల డిమాండ్‌పై ఉధృతం అవుతున్న ప్రజా ఉద్యమం

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో





మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి షాద్ నగర్ నియోజకవర్గంలోని మొగలిగిద్ద, చించోడు గ్రామాలను మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గతంలో మొగలిగిద్ద మండల డిమాండ్ కోసం ఉద్యమించారని కానీ ఇప్పటికీ పరిష్కారం కాకపోవడం ప్రజలలో అసంతృప్తిని కలిగిస్తోందని ఆయన తెలిపారు.మండలాలు ప్రకటించకపోతే ప్రజలు ఊరుకోరు,షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో గ్రామస్తులతో కలిసి మాట్లాడిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, “మొగలిగిద్ద, చించోడు మండలాలుగా ప్రకటించకపోతే ప్రజలు ఊరుకోరు” అని హెచ్చరించారు. గతంలో మండల డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇచ్చిన మీడియా వ్యాఖ్యల వీడియోలను కూడా ఆయన విడుదల చేశారు.”ఒకప్పుడు మండలాల కోసం ఉద్యమించిన ఎమ్మెల్యే శంకర్ ఇప్పుడు అధికారంలో ఉన్నారు. మండలాలను ప్రకటించకపోతే ప్రజలు తప్పకుండా ప్రశ్నిస్తారు.” అని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు. “ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొగలిగిద్ద గ్రామానికి వస్తున్న నేపథ్యంలో ఈ డిమాండ్‌ను నెరవేర్చాల్సిందే. మండలాలను ప్రకటిస్తే, చెరో మండలానికి రూ. 1 కోటి చొప్పున మొత్తం రూ. 2 కోట్ల చెక్కులను వేదికపైనే సీఎం చేతికి ఇస్తాను” అని ఆయన ప్రకటించారు.కళాశాల నిర్మాణంపై ఎమ్మెల్సీ విమర్శలు,షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం అంశంపై ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. “ప్రభుత్వం వద్ద నిధులు లేవా? ప్రభుత్వం అనుమతి లేకుండా భవనం నిర్మాణానికి ఎలా చందాలు సేకరిస్తున్నారు?” అని ప్రశ్నించారు. చందాలు ఇస్తున్న పారిశ్రామికవేత్తలు, వ్యాపారవర్గాలు

# క్రీడాకారులకు చేయూతన అందించిన చింతల వెంకట్రామిరెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 29:



మెదక్ జిల్లా.శివంపేట్ మండలం,దంతాన్ పల్లి గ్రామానికి చెందిన యువకులు శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి గారిని యువకులు మాకు వాలీబాల్ ఆడడానికి సరైన స్పోర్ట్స్ మెటీరియల్ లేదని చెప్పడంతో దంతాన్ పల్లి గ్రామ యువకులకు అడిగా వెంటనే తన సొంత డబ్బులతో అక్షరాల 15,000 వేల రూపాయలు గ్రామ యువకులకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో శివంపేట పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, గొల్ల మధు యాదవ్, గజేంద్రుల నర్సింలు, నాగేందర్ యాదవ్, దుర్గం ఆంజనేయులు,, గడ్డం నరేష్, ఆంజనేయులు గౌడ్, దంతాన్ పల్లి గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్‌లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిపై కాంగ్రెస్ నేత చెంది తిరుపతిరెడ్డి తీవ్ర విమర్శలు

ప్రజా గొంతుక /, రంగారెడ్డి జిల్లా బ్యూరో





షాద్ నగర్ పట్టణంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన రైతుల భూములను అక్రమంగా స్వాధీనం చేసుకోవడం, బీసీ, దళిత రైతులపై క్రిమినల్ కేసులు పెట్టడం, రౌడీషీట్లు ఓపెన్ చేయించడం వంటి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు.తిరుపతిరెడ్డి ఆరోపణలు:రైతుల భూములను కాజేసి, వారి జీవనోపాధిని నాశనం చేసిన చరిత్ర నవీన్ రెడ్డిదని మండిపడ్డారు.కోట్ల విలువైన భూములు స్వాధీనం చేసుకుని, గుళ్లు-గోపురాలకు విరాళాలు ఇవ్వడం గొప్పతనం కాదని విమర్శించారు.షాద్ నగర్ జూనియర్ కాలేజీకి ఇస్తున్న నిధులపై రూపాయి రూపాయి లెక్క చూపించాలని డిమాండ్ చేశారు.దమ్ముంటే తడి బట్టలతో షాద్ నగర్ చౌరస్తాకు రావాలని సవాల్ విసిరారు.నవీన్ రెడ్డి 32 క్రిమినల్ కేసులతో రికార్డు ఉన్న నేత అని ఆరోపించారు.10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో షాద్ నగర్‌లో అభివృద్ధి చేయలేదని విరుచుకుపడ్డారు.రైతులు భూకబ్జాలపై మంత్రి హరీష్ రావు, కేటీఆర్‌లకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని విమర్శించారు.మండలాల ఏర్పాటు విషయంలో రాజకీయం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్ మాట్లాడుతూ, నవీన్ కుమార్ రెడ్డి తనకు అనుకూలంగా మండల అంశాన్ని మలుచుకుని రాజకీయం చేస్తున్నారని విమర్శించారు.మొగిలిగిద్ద మండలంపై మాత్రమే అసెంబ్లీలో ప్రస్తావించారని, చించోడు మండలంపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.కేవలం రాజకీయ లాభం కోసమే మండల అంశాన్ని వినియోగించుకుంటున్నారని ఆరోపించారు.ఈ సమావేశంలో కొందుర్గు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.నవీన్ రెడ్డిపై కాంగ్రెస్ నేతల ఆరోపణలు రాజకీయంగా ఏమేరకు ప్రభావం చూపిస్తాయో చూడాలి.

# హైదరాబాదులో ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పుల వేల గొంతుల సభ విజయవంతం చెయ్యాలి

సమాచార హక్కు చట్టం వరంగల్ జిల్లా కన్వీనర్,35వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సంగి నాగేందర్ మాదిగ

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



హైదరాబాదులో ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు,వేల గొంతుల కార్యక్రమానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొనే భారీ సభకు దళిత సోదరులు,బడుగు,బలహీన వర్గాలు,కర్షకులు,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వరంగల్ తూర్పు నియోజకవర్గ 35వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,సమాచార హక్కు చట్టం వరంగల్ జిల్లా కన్వీనర్ సంగి నాగేందర్ మాదిగ పిలుపునిచ్చారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న హైదరాబాదు రాజధానిలో మాదిగ డప్పు మోగించాలని ఇచ్చిన పిలుపుకు స్పందించి,శివనగర్ 35వ డివిజన్ పట్టణ పరిధిలోని పలు కాలనీలలో ఫిబ్రవరి 7వ తారీకు సమావేశానికి రావలసినదిగా ఆహ్వానిస్తూ ప్రచారం నిర్వహించిన సమాచార హక్కు చట్టం వరంగల్ జిల్లా కన్వీనర్,35వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సంగి నాగేందర్ మాదిగ డప్పు కొడుతూ.. ప్రచారం చేశారు.ఆగస్టు 1 నాడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్రాల వారిగా ఏబిసిడి వర్గీకరణ చేసుకోవచ్చని తెలిపిన మరు క్షణమే మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా మన రాష్ట్రంలోనే వర్గీకరణ చేపడతామని చెప్పి వాయిదా వేయడం వలన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడానికి లక్ష డబ్బులు వేల గొంతుకల కార్యక్రమం తీసుకువచ్చారు.దీనికి మద్దతుగా నేడు(బుధవారం)వరంగల్ పట్టణ చౌరస్తాలో డప్పు దరువు అనే కార్యక్రమము వరంగల్ జిల్లా మండల పరిధిలోని అన్ని డివిజన్లు,గ్రామాల ప్రజలు లక్ష డప్పులు వేల గొంతుకులకు మద్దతుగా రావలసినదిగా ఆహ్వానిస్తున్నాము షెడ్యూల్డ్ కులాలలోని 59 కులాలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని 35వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,సమాచార హక్కు చట్టం వరంగల్ జిల్లా కన్వీనర్ సంగి నాగేందర్ మాదిగ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# చౌటుప్పల్ మండల రైతుల నీళ్ల గోస

రైతుల పక్షాణ నిలబడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామ పరిధి లోని రిక్కల సత్తి రెడ్డి ఫంక్షన్ హాల్ లో బుధవారం రోజున మెట్టు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన దాదాపు 10 గ్రామాల ప్రజలు కరువుతో ఉన్న గ్రామాలకు సాగు నీరు సాధించడమే లక్ష్యంగా సమావేశమయ్యారు ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా మీరెడ్డి శ్యాం ప్రసాద్ రెడ్డి రిటైర్డ్ ఈ ఈ మరియు ప్రెసిడెంట్ తెలంగాణ ఇంజినీర్స్ అసోసియేషన్ మరియు ప్రొఫెసర్ కట్టా భగవంత రెడ్డి ( తెలంగాణ జల సాధన సమితి) కన్వీనర్ వచ్చారు. సమావేశం లో రైతులు తీవ్రమైన ఎద్దడిలో ఉన్నామని సాగుకు కే కాక తాగు నీళ్ళు లేని పరిస్థితి ఉన్నదని ఎలాగైనా మాకు సాగు నీరు తీసుకువచ్చే లభ్యత గురించి అడిగారు.శ్యాం ప్రసాద్ రెడ్డి రైతులను ఉద్దేశిస్తూ నేను గతం లో ఇరిగేషన్ అధికారిగా పని చేసాను చాలా ప్రాతంలో సర్వేలు చేసి సాగు నీరు లభ్యతలు చూపాను అని అన్నారు ఇప్పుడు మీ అందరి కోరిక మేరకు రిటైర్డ్ ఇంజనీర్లు తో సమావేశమయ్యి ఒక సర్వే నిర్వహించి లిఫ్ట్ ల ద్వారా లేకా కాలువల ద్వారా ఎక్కడి నుండి మీ ప్రాంతానికి నీళు ్ళ వస్థాయో అధ్యయనం చేస్తామని అవసరమైతే మీ తరపున మేము ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

# వెలి జర్ల దేవుని భూములకు రక్షణ కరువు.

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



దేవునికి సంబంధించిన భూములపై అక్రమ కట్టడాలు కొనసాగుతుండటంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేల కోట్ల రూపాయల విలువైన భూములు అక్రమార్కుల చేతుల్లో చిక్కుకుపోతుండటాన్ని వారు తప్పుబట్టారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం...వెలిజర్ల గ్రామానికి చెందిన దేవాదాయ శాఖకు సంబంధించిన భూమి సర్వే నెంబర్ 33/19లో మూడు ఎకరాల 15 గుంటల భూమి ఉంది. దీనిలో కొంత భాగం దేవునికి సంబంధించిన భూమిని ఆక్రమించేందుకు కొందరు యత్నిస్తున్నారు. దేవాదాయ శాఖకు సంబంధించిన భూమిని పక్కనే ఉన్న వారు కొంత భాగాన్ని అక్రమంగా గోడ నిర్మాణం చేపడుతున్నారు. సోమవారం గ్రామస్థులు మండల కార్యాలయానికి ఫిర్యాదు చేయగా, పనులు తాత్కాలికంగా నిలిపివేశారు. అయితే, నేడు మళ్లీ పనులు ప్రారంభమయ్యాయని గ్రామస్థులు తెలిపారు. తాత్కాలికంగా అధికారుల చర్యలు తీసుకోవడంతో గ్రామస్తులు మండిపడుతున్నారు.గతంలోనూ ఇలాంటి సమస్యలు ఎదురైనా అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం వల్ల అక్రమార్కులు అండగాని నిలుస్తున్నారని వాదనలు వినిపిస్తున్నాయి . ప్రభుత్వ భూములు రక్షించాల్సిన అధికారులే అక్రమ కట్టడాలకు ప్రోత్సహిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాల్సిన బాధ్యత ఉన్న అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,కొందరికి అండగా నిలుస్తున్నారని వారు విమర్శించారు.తక్షణమే అక్రమ కట్టడాలను నిలిపివేయాలి,దేవుని భూములను పరిరక్షించే చర్యలు తీసుకోవాలి,సంబంధిత అధికారులను బాధ్యత నుంచి తొలగించాలని ప్రజలు కోరారు.తక్షణ చర్యలు తీసుకోకపోతే హిందూ సంఘల ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించి ఆందోళన చేపడతామని గ్రామస్థులు హెచ్చరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యలపై స్పందించి, సమర్థమైన చర్యలు తీసుకుంటారని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థులకు చదువు తో పాటు క్రీడలనుప్రోత్సహించాలి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



చదువుతోపాటు పాటు క్రీడలను ప్రోత్సహించాలని క్రీడలలో కూడా విద్యార్థులు రాణించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం పొట్రు అన్నారు. బుధవారం హకీంపేట్ లోని తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్ ను జిల్లా కలెక్టరు సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ లో రాకెట్ క్రీడలను ప్రవేశపెట్టి ఆ దిశగా విద్యార్థులను ప్రోత్సహించాలని స్కూల్ స్పెషల్ ఆఫీసర్ కు సూచించారు.టెన్నీస్, బ్యాట్మెంటన్, టేబుల్ టెన్నిస్ వంటి క్రీడలను తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్ లో స్పెషల్ ఆఫీసర్ కు కలెక్టరు సూచించారు.స్కూలులో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని వారికి విద్యతోపాటు క్రీడలను ఏవిధంగా నేర్పిస్తూన్నారని అడిగి తెలుసుకున్నారు. స్కూలులో గల విద్యార్థుల తరగతి గదులు, క్రీడల ప్రాక్టీస్ హాలులను, గ్రౌండ్స్, డైనింగ్ హాల్, కలియ తిరిగి పరిశీలించారు.విద్యార్థులకు అందించే మెనూ చార్టును పరిశీలించి మెను ప్రకారం విద్యార్థులను భోనజం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.క్రీడల ప్రాక్టీస్ హాల్ లో పరికరాలను పరిశీలించి వాటి గురించి అడిగి తెలుసకున్నారు.ఓపెన్ గ్రౌండ్స్ లలో వీక్షకులకు సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్ స్పెషల్ ఆఫీసర్ సుధాకర్ రావు ప్రస్తుతం స్కూల్ లో 4 వతరగతి నుండి 12వ తరగతి వరకు 430 మంది విద్యార్థులు ఉన్నారని, ప్రతి సంవత్సరం 40 మంది విద్యార్థులను అడ్మిషన్ తీసుకోవడం జరుగుతుందని కలెక్టరుకు తెలియజేసారు.ఉదయం 10 గంటల నుండి 3 గంటల వరకు క్లాసులు జరుగుతాయని, ఉదయం సాయంత్రం క్రీడల ప్రాక్టీసు ఉంటుందని తెలిపారు. మెడికల్ రూంలో మెడికల్ ఆఫీసర్, మెడిసిన్, ఫిజియోథెరపి అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి గోపాల్ రావు, స్కూల్ ప్రిన్సిపల్ ప్రకాష్, మెడికల్ ఆఫీసర్ ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల కౌన్సిలింగ్ నిర్వహించిన రెండవ ఎస్సై డి లలిత

ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్



మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ లోని స్థానిక రవీంద్రఖని రైల్వేస్టేషన్ ఏరియాలో రామకృష్ణాపూర్ అదనపు ఎస్సై డి లలిత ఆధ్వర్యంలో సైబర్ నేరాల పట్ల కౌన్సిలింగ్ నిర్వహించారు ఎస్సై డి లలిత మాట్లాడుతూ అపరిచితుల నుండి కాల్స్ వస్తే మాట్లాడి పర్సనల్ డేటా మరియు ఓటీపీ చెప్పొదని తెలియని వారు ఎవరైనా మీకు కాల్స్ చేసి బ్యాంకు నుండి మాట్లాడుతున్నాము అని డీటెయిల్స్ చెప్పమని అడిగితే వారికీ మీ యొక్క డీటెయిల్స్ ఇవ్వొద్దన్నారు అంతర్జాతీయ కాల్స్ వస్తే అప్రమత్తం గా ఉండాలని సూచించారు ఎవరైనా అకౌంట్ లో నుండి డబ్బులు పోగుట్టుకున్నట్టు అయితే వెంటనే సైబర్ క్రైమ్ నెంబర్ 1930 కీ కాల్ చేయాలనీ డబ్బులు పోగొట్టుకున్న వెంటనే కాల్ చేస్తే సత్వరా న్యాయం జరుగుతుంది అని వారు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం లొ హెడ్ కానిస్టేబుళ్లు మరియు కానిస్టేబుల్ కాలనీ వాసులు పాల్గొన్నారు

## దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు..

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం



పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రాయగూడెం గ్రామంలో ఇటీవల మరణించిన బోయిన ముత్తమ్మ గారి దశ దిన కర్మ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని, వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండలం బీసీ సంఘం అధ్యక్షుడు బోయిన రేణుకా రావు నేలకొండపల్లి మండల వైస్ ఎంపీపీ పతానపు నాగయ్య దేగల రోశయ్య తీగ వెంకటేశ్వర్లు ఎక్స్ ఎంపీపీ బోయిన పిచ్చయ్య దేశ బోయిన ఉపేందర్ దేగల వేణు బోయిన రమేష్ బోయిన వేలాద్రి బోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగించండి

జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం



: పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలని భావితరాలకు మంచి వాతావరణాన్ని అందజేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎంకటేశ్వర చారి అన్నారు. దుమ్ముగూడెం కస్తూరిబా గాంధీ విద్యాలయంలో జరుగుతున్న నేచర్ క్యాంపును బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికి వారు వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ప్రకృతికి ఎలాంటి నష్టం కలిగించకుండా వాతావరణానికి హాని చేసే చర్యలు చేపట్టకుండా ఉండాలని కోరారు. ఇక్కడ నేర్చుకున్న ప్రతి అంశాన్ని పాఠశాలకు వెళ్లి విద్యార్థులు అందరికీ పర్యావరణం ప్రకృతిపై అవగాహన పెంచాలని, ప్రతి ఇంటిలో మొక్కలు నాటే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా జిల్లా సైన్స్ అధికారి ఎస్ చలపతి రాజు నేచర్ క్యాంపు గురించి వివరించారు. అనంతరం దుమ్ముగూడెం గ్రామంలోని ముత్యాలమ్మ గుడి వద్ద పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించి ఇంటింటికి ప్లాస్టిక్ వాడకం పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణాంకల అధికారి ఎస్. శ్రీనివాస్, ఎన్ జి సి రాష్ట్ర రిసోర్స్ పర్సన్ జి.రాజశేఖర్రావు మండల విద్యాశాఖ అధికారి సమ్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎవీ. రామారావు, కేజీబీవీ ఎస్ఓ శోభారాణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 2న వరంగల్ లో జరిగే బీసీ గర్జన సభ ను జయప్రదం చేయండి

ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ ప్రజా గొంతుక న్యూస్,(జనవరి29) సూర్యాపేట:



ఫిబ్రవరి 2న వరంగల్ లోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగే బిసి గర్జన సభను జయప్రదం చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసి ఎంఎస్ మాజీ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ లో బుధవారం ఆయన నివాసం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 60 శాతం పై ఉన్న బీసీలు రాజకీయ, ఆర్థిక, విద్యాపరంగా, సిని రంగంలో బీసీలు అణచివేతకు గురవుతున్నారని తక్కువ శాతం అగ్ర కులాలు పెత్తనం చెలాయిస్తూ బీసీ ఓట్లను పావులుగా వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచిన కానీ వెనుకబడిన వర్గాల జీవితంలో మార్పు లేదని అగ్రకుల పేద విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యుసి రిజర్వేషన్ ను వర్తింపజేయడం వలన బీసీ విద్యార్థులు అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం లో రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చిందని పూర్తిస్థాయిలో ఏ ఒక్క హామీను కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందని విమర్శించారు. బీసీ ప్రధాని ఉండి కూడా బీసీలను కు న్యాయం జరగడం లేదని వాపోయారు. బీసీలను ద్రోహం చేస్తున్న పార్టీల వైఖరిని ఎండగట్టి బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా చైతన్యం తీసుకొస్తామని చెప్పారు. బీసీ మహా గర్జనకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ మేధావులు, బీసీ సంఘాల నాయకులు హాజరవుతున్నారని పార్టీలకతీతంగా బీసీలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగస్వామి, చాంద్ పాషా, వల్లాల సైదులు, ఆవుల అంజయ్య యాదవ్, గండమల్ల వెంకన్న, మామిడి శోభన్, జానకీరాములు, వల్లాల బుచ్చయ్య, సుమన్, విజయ్, కోటేష్, బూర కిరణ్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజాస్వామ్యంలో పత్రికలు ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలి

మెట్రో దినపత్రిక 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్ పి, రాం బాబు ప్రజా గొంతుక న్యూస్, (జనవరి29) సూర్యాపేట:




ప్రజాస్వామ్యం లో దినపత్రిక లు ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని జిల్లా అదనపు కలెక్టర్ పి, రాంబాబు అన్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెట్రో తెలుగు దినపత్రిక 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను మెట్రో దినపత్రిక సూర్యాపేట జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఉయ్యాల నరసయ్య ఆధ్వర్యంలో బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య మెట్రో దినపత్రిక వారధిగా ఉంటూ నిజాలను నిర్భయంగా రాస్తూ పత్రికా రంగంలో ప్రత్యేక స్థానం పొందిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో ఇరవై ఎనిమిది ఏళ్లుగా మెట్రో ఈవినింగ్స్ తెలుగు దినపత్రిక విశ్లేషణాత్మకమైన కథనాలను ప్రజలకు అందించడం అభినందనీయమన్నారు. ఫోర్త్ ఎస్టేట్ రంగంగా పత్రికల పాత్ర ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జే, ఐ జేయు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ, జర్నలిస్టులు తండు వెంకన్న,దోసపాటి అజయ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్ భత్తుల శ్రీశైలం కు వీడ్కోలు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం 19 వ వార్డులో గ్రామపంచాయతీ ఏర్పడినప్పటి ఇప్పటి దాకా అభివృద్ధి చేయని పనులు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చెరువు కట్టకు వీధిలైట్లు డ్రైనేజీ పనులు సిసి రోడ్లు హైందూమ్ మార్కెట్ డ్రైనేజీ రామాలయం గుడి వెనక నుండి భవాని నగర్ వరకు డ్రైనేజీ మరియు సిసి రోడ్లు ఇండ్లపై నుండి 11 కెవి కరెంట్ వైర్లు కట్ట మైసమ్మ కాలనీలో సిసి రోడ్లు వార్డుకు పోయే రహదారులకు రోడ్లు మరియు 2020 లో వచ్చిన వర్షాలకు జెసిపి సహకారంతో వాటర్ వెళ్లే విధంగా చేసి ప్రజల మన్ననలు పొందారు. స్వాగత్ రియల్ ఎస్టేట్ వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి పై పనులను గుర్తుకు చేసుకున్నారు .ఈ యొక్క కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ బొడిగె అరుణ బాలకృష్ణ కు కూడా సన్మానం చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో గుజ్జుల సురేందర్ రెడ్డి అన్నమోను గోవింద్ గుజ్జుల రవీందర్ రెడ్డి కాసుల వెంకటేశం ముదుగు మల్లేశం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ వస్త్రాం గంగా రాములు అమృతం వెంకటేశం భత్తుల నరసింహ తౌరుపునూరి వెంకటేశం కుక్కల నరసింహ లింగస్వామి సారయ్య వీరమల్ల యాదయ్య వెంకటేశం ఉష్కాగుల రమేష్ మునుకుంట్ల సత్యనారాయణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మాఘ స్నానాలకు..భక్త జనం

ప్రజాగొంతుక (పాపన్నపేట)



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.మాఘ అమావాస్య సందర్భంగా దుర్గమ్మకు విశేషఅలంకరణ చేశారు.అర్చకులు మాతకు ప్రత్యేక పూజలు చేశారు.పెరుగు అన్నం ప్రసాదాన్ని మాతకు నివేదించారు.భక్తులు బుధవారం వనదుర్గా క్షేత్రానికి భారీగా తరలి వచ్చారు.మంజీరా నదిపాయల్లో పుణ్య స్నానాలు చేశారు.అనంతరం వనదుర్గమ్మను దర్శించుకున్నారు.ఒడి బియ్యం,బోనాలు,తలా నీలాలు సమర్పించారు.కానుకలు హుండీలో వేశారు.బండ రాళ్లు,వృక్షాల కింద కూర్చొని భక్తులు రుచికరమైన ఆహారాన్ని తిన్నారు.సూదూర ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులతో వనంలో సందడి నెలకొంది.హైదరాబాద్ నుండి పోతంశెట్టి పల్లి మీదుగా వంతెనల మీదుగా రాకపోకలు ఎక్కువగా సాగాయి.వనదుర్గా ప్రాజెక్ట్ నీటితో పర్యాటకులను కనువిందు చేసింది.ఆలయ ఈఓ చంద్ర శేఖర్ తగు ఏర్పాట్లు చేశారు.మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఉదయం అమ్మవారిని దర్శించుకున్నారు.ఎస్ పి ఉదయ్ కుమార్ బందోబస్తు పర్యవేక్షించారు.ఈసందర్భంగా పోలీస్ శాఖ,రెవెన్యూ శాఖ,వివిధ శాఖల అధికారుల సహాయంతో భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ ఈఓ తెలిపారు.

## ఘనంగా వాసవి మాత కు మహా అభిషేకం

ప్రజా గొంతుక న్యూస్,(జనవరి29) సూర్యాపేట:



జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాలను పురస్కరించుకొని 3వరోజు అంగరంగ వైభవంగా దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంపై శ్రీ వాసవి మాత ఉత్సవ విగ్రహానికి వివిధ రకాల పండ్ల రసాలతో ఘనంగా అభిషేకము నిర్వహించారు. సూర్యాపేట నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అభిషేక కార్యక్రమంలో పాల్గొని భక్తిపారవశంతో కొంతమంది భక్తులు పూనకాలతో ఊగిపోయారు. అంతకుముందు 108 కలశాలతో పంచామృతాలతో పట్టణంలో పెద్ద ఎత్తున మహిళలు వాసవి మాత మాల ధారణ స్వాములు కోలాటాలతో ఊరేగింపుగా శోభయాత్ర నిర్వహించి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో వాసవి దేవాలయ ప్రాంగణం ఆధ్యాత్మికశోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, వాసవి మాలాధారణ నిర్వాహకులు పబ్బతి వేణుమాధవ్, కల కోట లక్ష్మయ్య మాట్లాడుతూ నేడు గురువారం సాయంత్రం మూడు గంటలకు వాసవి దేవాలయం నుండి బెంగళూరుకు చెందిన రాండోల్ బృందం తో పాటు , కోలాటాలతో పెద్ద ఎత్తున సూర్యాపేటలో మొట్టమొదటిసారిగా కానీ విని ఎరుగని రీతిలో శోభయాత్ర నిర్వహిస్తున్నట్లు భక్తులు పెద్ద ఎత్తున శోభయాత్రలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలన్నారు. ఈనెల 31న వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక అభిషేకం తో పాటు హోమం, ఒడిబియ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, సింగిరి కొండ రవీందర్ ,తోట శ్యాంప్రసాద్, పోలా రాధాకృష్ణ, వెంపటి శబరినాథ్,ఈగ దయాకర్, బిక్కుమల్ల కృష్ణ, నూక రవిశంకర్, మంచాల శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్, గుండా శ్రీధర్, రాచర్ల కమలాకర్, తోట రమేష్, మీలా వంశీ,బజ్జూర్ శ్రీనివాస్, గుమ్మడవెల్లి శ్యామ్, యామ సంతోష్, వంగవీటి రమేష్, సింగిరికొండ ప్రదీప్ కుమార్ , మనసాని రామమూర్తి,చిలుకల స్వాతి శ్రీనివాస్, మనసాని నాగేశ్వరరావు, సింగిరికొండ కరుణ, పబ్బతి వసంత, కలకోట అనిత, గుండా శ్రీదేవి, దేవరశెట్టి ఉమారాణి, తెడ్లపల్లవి,పోలా సుధామని, గుండా సుధా మాధురి,వంగవీటి సుజాత, పైడిమర్రి కేశవులు,ఈగ.విజయ లక్ష్మి,బిక్కు మల్ల ఉదయశ్రీ, మిట్టపల్లి శ్రీదేవి, సుజాత,లక్ష్మి,జ్యోతి,సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు పరీక్షా ఫ్యాడ్ లు అందజేత.....

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు , ఆల్ ఇన్ వన్ బుక్స్ లయన్స్ క్లబ్ తరపున అందజేశారు.లయన్స్ క్లబ్ ఆఫ్ బచ్చన్నపేట తరపున లయన్స్ క్లబ్ 320 ఎఫ్ జిల్లా జీఎస్టీ కో ఆర్డినేటర్ లయన్ రమణా రెడ్డి , బోర్డు ఆఫ్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి , పూర్వ జిల్లా రీజియన్ చైర్మన్ ఇదులకంటి ప్రతాప్ రెడ్డి పూర్వ జోనల్ చైర్పర్సన్ చల్లా శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా జెడ్ పి హెచ్ ఎస్ పడమటి కేశ్వాపూర్, జెడ్ పి హెచ్ ఎస్ కట్కూర్ పాఠశాల లోని 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా ప్యాడ్ లు మరియు అల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతిలో ఉన్నంత చదువు చదివి ఉన్నంత శిఖరాలకు ఎదగాలని వారికి, అత్యధిక మార్కులు సాధించాలని ,విద్యార్థులకు ఆర్థికంగా సహాయం చేయడానికి ఎప్పుడూ అండగా ఉంటామని తెలియజేశారు.

# అమావాస్య అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్,(జనవరి29) సూర్యాపేట:



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి మాత కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్ద బుధవారం అమావాస్య సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ ఇ వన్ 04ఏ, సూర్యాపేట వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు రవితేజ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా అమావాస్య అన్నదానం నిర్వహిస్తున్నామని నూతన అధ్యక్షులు కూడా అదే విధానాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, ట్రెజరర్ వెంపటి శబరినాథ్, గుమ్మడవెల్లి శ్యాంసుందర్, రీజినల్ సెక్రటరీ యామా సంతోష్, యూత్ క్లబ్ ట్రెజరర్ మైలవరపు సతీష్, దాతలు రామకృష్ణ, చందా వెంకన్న, నోముల వెంకటేశ్వర్లు, రతన్, తునుకునూరి సంతోష్, జడ్జీ బుద్ధ శ్రీనివాస్ గుప్తా, భాను తేజ, తదితరులు పాల్గొన్నారు



# కబడ్డీ పోటీల్లో తృతీయ బహుమతి సాధించిన బచ్చన్నపేట టీం..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

నర్మెట్ట మండల కేంద్రంలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో జరిగిన జనగామ జిల్లా స్థాయి గ్రామీణ క్రీడోత్సవాలను బచ్చన్నపేట కబడ్డీ టీం తృతీయ బహుమతి సాధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కబడ్డీ క్రీడాకారులు రాగిరు అజయ్ కుమార్, దండు గుల ఆనంద్, అరవింద్, బొలుగుల సాగర్, బొలుగుల సందీప్, గుండా అఖిలేష్, పురాణం చరన్, సోమల విజయ్ పాల్గొని విజయం సాధించారు...

# గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం

అర్జున్ గౌడ్ ప్రజాగొంతుక,చౌడాపూర్ :

చౌడాపూర్ మండలం మక్తవెంకటాపూర్ లోని శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మరియు మరియమ్మ యడి గుడి నిర్మాణానికి తన వంతు సాయంగా కిస్మాత్ పూర్ నివాసి అయినా అర్జున్ గౌడ్ 51000/- రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అర్జున్ గౌడ్ మాట్లాడుతూ దైవ కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని,ఆధ్యాత్మిక దైవచింతలో లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు.ఈమేరకు ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ భక్తులు తమ వంతు సాయంగా విరాళాలు అందివ్వడం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రి సిబ్బంది సమస్యలు వెంటనే పరిష్కరించాలి

హాస్పిటల్ వర్కర్ సమస్యలు పరిష్కారం చేయాలి ఏఐటీయూసీ

ప్రజా గొంతుక రేవల్లి



హాస్పిటల్లో పనిచేస్తున్న వర్కర్స్ సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీహరి అన్నారు. బుధవారం రేవల్లి మండలంలోని సిహెచ్సి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు కార్మికులతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు ఆరు నెలల నుంచి వేతనాలు చెల్లించడం లేదని అరకొరక జీతాలతో నెట్టుకొస్తున్న కార్మికుల జీవితాలు అగమ్య గోచరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల యొక్క శ్రమను అటు ప్రభుత్వం ఇటు వెంకటయ్య ఏజెన్సీ దోచుకుంటున్నారని ఆరోపించారు. వారి కనీస వేతనం 18000 ఇవ్వాల్సి ఉండగా కేవలం 9000 మాత్రమే చేతిల పెట్టి చేతులు దులుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పీఎఫ్ ఈఎస్ఐ కట్టింగ్ అంటూ ఏజెన్సీ పేరుతో 4000 రూపాయలు కట్ చేస్తున్నారని. ఈఎస్ఐ కార్మికుల పేరుతో నెంబర్ అలర్ట్ అయినా ఫోన్ నెంబర్ లింకు మాత్రం ఆంధ్ర వాళ్లకు సంబంధించిన నెంబర్లను పెట్టారని దీంతో అసలు పని చేస్తున్న కార్మికుల ఈఎస్ఐ నెంబర్లకు ఫోన్ నెంబర్లకు మ్యాచ్ కావడం లేదు అన్నారు. తక్షణమే అధికారులు జోక్యం చేసుకొని రేవల్లిలో పేషంట్ కేర్ మరియు సెక్యూరిటీ గార్డులను నియమించి. అదనపు పని భారాన్ని తగ్గించాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఆరు నెలల వేతనాలను తక్షణమే విడుదల చేయాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిద్దు జహేరాబేగం లక్ష్మమ్మ,ఆశాభి, వెంకటమ్మ, ఇందిరమ్మ, లక్ష్మీదేవమ్మ తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



బుధవారం రోజున రాజీవ్ స్మారక ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పిల్ల మారయ్య అనారోగ్యం కారణంగా మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులకు 15 వేల రూపాయలు నగదుగా ట్రస్ట్ కార్యదర్శి ఎంఏ ఖయ్యూం ట్రస్ట్ సభ్యులు నల్ల నరసింహ అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఊదరి నరసింహ ఎరగోని లింగస్వామి గ్రామ శాఖ అధ్యక్షులు బండమీది ఎల్లయ్య బండమీది వెంకటేశం కళ్లెం దయాకర్ రెడ్డి సుర్కంటి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.మరియు లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన తీవ్ర అనారోగ్యంతో ఉన్న కాంగ్రెస్ నాయకులు పుర్రు ముత్తయ్య కు 5000 రూపాయలు మరియు సుర్కంటి కేశవరెడ్డికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ట్రస్ట్ కార్యదర్శి ఎంఏ ఖయ్యూం మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలకు రాజీవ్ ట్రస్ట్ అండగా ఉంటుందని ,కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్య పడవద్దని వారందరి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుర్కంటి వెంకట్రెడ్డి కొరగాయ లింగస్వామి మాజీ కౌన్సిలర్ ఊదరి యాదయ్య ఆరుట్ల యాదయ్య బోదుల శంకరయ్య మరియు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి చిత్రపటానికి పలాభిషేకం చేసిన నరసవ్వ

ప్రజా గొంతుక న్యూస్
నర్సంపేట




తన కొడుకుకు ఇందిరమ్మ ఇల్లు,తన మనవడికి నూతన రేషన్ కార్డు మంజూరు కావడంతో ఆనందం వ్యక్తం చేస్తూ"ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి"చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ముసలవ్వ నరసమ్మ

# జంతు సంరక్షణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



జంతు సంరక్షణకు పాటించాల్సిన నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, నిబంధనల మేరకు జంతువులను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జంతు సంరక్షణ చర్యలపై రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జంతు సంరక్షణకు భారత ప్రభుత్వం జాతీయ జంతు కళ్యాణ మండలిని (ఎనిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా) ను స్థాపించిందని, వీధి కుక్కలు జంతువుల పట్ల సానుభూతితో వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు.కుక్క కాటుకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కుక్క ఒకవేళ కరిస్తే వెంటనే తీసుకోవాల్సిన ప్రథమ చికిత్స పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏ,జి ప్రకారం అడవులు, సరస్సులు, నదులు వన్యప్రాణులతో సహా సహజ పర్యావరణాన్ని రక్షించడం, జీవుల పట్ల కరుణ కలిగి ఉండడం ప్రతి పౌరుడి కర్తవ్యం అని కలెక్టర్ తెలిపారు. పెంపుడు జంతువులకు తప్పకుండా క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని, వాటిని నిర్దయగా బయట వదిలి వేయవద్దని, పశువులను ఇతర జంతువులను, పక్షులను రవాణా చేసే సమయంలో తప్పనిసరిగా జంతు రవాణా నిబంధనలు పాటించాలని,వన్యప్రాణులను చూస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించి వాటిని సురక్షిత అటవీ ప్రాంతానికి తరలించుటకు సహకరించాలని కలెక్టర్ తెలిపారు.వీధి కుక్కలను చంపుట వేరే ప్రాంతాలకు తరలించుట, హింసించుట నేరమని, జంతు సంరక్షణ కొరకు సేవ చేయు వారికి, స్వచ్ఛంద సంస్థలకు ప్రతి పౌరుడు సహకరించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్ , జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# జిల్లా విద్యాశాఖ అధికారిని సన్మానించిన లక్ష్మీనగరం గ్రామ ప్రజలు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

దుమ్ముగూడెం మండల పర్యటనకు విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారిని లక్ష్మీనగరంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో బుధవారం లక్ష్మీనగరం గ్రామ ప్రజలు సత్కరించారు. లక్ష్మీ నగరం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఏర్పాటుకు అన్ని విధాల సహకరించి కృషిచేసిన విద్యాశాఖ అధికారికి గ్రామ పెద్దలు, యువత ప్రత్యేక ఆహ్వానం పలికి, ఆయనను శాలువాతో సత్కరించారు. అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్య ను, ఎఫ్ ఏ ఓ శ్రీనివాసు ను గ్రామ పెద్దలు సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామ పెద్దలను జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేకంగా అభినందిస్తూ గ్రామ పెద్దలు పాఠశాల సమస్యలను విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లగా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని గ్రామ పెద్దలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బొడ్డు నాగేశ్వరరావు, హైమావతి, విద్యార్థులు, గ్రామ పెద్దలు, గ్రామ యువత పాల్గొన్నారు.



# జనవరి 31న ద్విచక్ర వాహనాల వేలం నిర్వహణ..

## ఎక్సైజ్ శాఖ ఇన్స్ పెక్టర్ ఎన్.నరేందర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, పెద్దపెల్లి పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను జనవరి 31న ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ శాఖ ఇన్స్ పెక్టర్ ఎన్.నరేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొహిబిషన్ చట్టం ప్రకారం సీజ్ చేసిన తొమ్మిది ద్విచక్ర వాహనాలను జనవరి 31న వేలం వేస్తున్నామని, ఈ వేలంలో పాల్గొనాలనుకునే ఆసక్తి గల వారు జనవరి 31న ఉదయం 9 నుంచి 10 గంటల వరకు ధరావత్ డబ్బున్న చెల్లించి రసీదు తీసుకోవాలని, ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం కార్యక్రమం ఉంటుందని, వాహనాల గురించి ఏదైనా సందేహం ఉంటే పెద్దపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నందు సంప్రదించవచ్చని ఎన్.నరేందర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎల్లమ్మ దశదినకర్మకు హాజరైన సమాచార హక్కు చట్టం దుగ్గొండి మండల అధ్యక్షుడు అమరేందర్

(ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి)



గీసుకొండ మండలం గొర్రె కుంట గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నామిండ్ల క్లెమెంట్ తల్లి నామిండ్ల ఎల్లమ్మ దశదినకర్మకు బుధవారం నాడు హాజరై నివాళు లు అర్పించిన దుగ్గొండి ఎమ్మార్పీఎఫ్ మరియు సమాచార హక్కు చట్టం దుగ్గొండి మండల అధ్యక్షుడు గూడెపు అమరేందర్ ప్రధాన కార్యదర్శి నామిండ్ల రమేష్, కిరణ్,బాబు హాజరై నివాళులు అర్పించారు.



## ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ బాంకెట్ హాల్ బుధవారం చౌటుప్పల్ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఫోటోగ్రాఫర్ సంక్షేమానికి  నూతనంగా జిల్లాకు ఎంపికైన జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోజు యజమాచారి జిల్లా సహాయ కార్యదర్శి గంగాపురం కాటంరాజు గౌడ్ సలహాదారుడు విశ్వనాధ్ చంద్రశేఖర్ లను శాలువాలతో సన్మానించారు  ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు తంబరేణి రవీందర్ మండల అధ్యక్షుడు తొర్పునూరి సాయిలు గౌడ్ ప్రధాన కార్యదర్శి సుక్క స్వామి కోశాధికారి వనం ఋషి తదితర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

## పబ్లిక్ హెల్త్ సెంటర్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిననల్గొండ జిల్లా కలెక్టర్


(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: జనవరి:29నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా పట్టణ కేంద్రంలో గల పబ్లిక్ హెల్త్ సెంటర్ ని నల్గొండ జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది ఇట్టి విషయం తెలుసుకుని అనుముల మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ కలెక్టర్ ని కలిసి అనుముల మార్కెట్ యార్డ్ నందు కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరడం జరిగినది ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి స్పందించి త్వరలోనే కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయుటకు కృషి చేస్తామని తెలుపుట జరిగినది



## కల్వర్టును ఢీ కొట్టిన కారు ఇద్దరు మృతి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి దాబా దగ్గర తెల్లవారుజామున టీఎస్15ఈకే 7314 ఎర్టిగా వాహనం రోడ్డు పక్కన ఉన్న కల్వర్టును  ఢీ కొట్టింది. కారులో ఉన్న ఏడుగురు సిద్దిపేట నుండి కాళేశ్వరం కు దైవ దర్శనానికి వెళ్తున్నట్లు సమాచారం. కారులో ఏడుగురు ప్రయాణిస్తున్నారు. అందులో ఇద్దరు భార్య భర్తలు మృతి చెందగా, మిగతా ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా అందులో ఇద్దరు చిన్నపిల్లలు కూడా ఉన్నారు. క్షతగాత్రులను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయాలైన వారిని కూడా కరీంనగర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న సుల్తానాబాద్ ఎస్ఐ శ్రావణ్ కుమార్   కరీంనగర్ ఆస్పత్రి కి తరలించి చికిత్స అందిస్తున్నారు.







అక్షిత 2025 క్యాలెండర్ ను... జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్... జనగామ జిల్లా అక్షిత స్టాఫ్ రిపోర్టర్ వనమైన వెంకటేష్ గౌడ్ లు ఆవిష్కరించారు...

## నిర్లక్ష్యం గా, అజాగ్రత్త గా నడపడం వల్లనే అధిక రోడ్డు ప్రమాదాలు..

### ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:రోడ్ భద్రత మాషోత్సవాల సందర్భంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణ కేంద్రం లోని ఐటిఐ కళాశాల ఆవరణలో ఆటో డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం ఐటిఐ కళాశాల, బస్ స్టాండ్, కమాన్ చౌరస్తా నుండి, కలెక్టరేట్ అక్కడ నుండి ఆర్టీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ... ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ఖాకీ చొక్కా విధిగా ధరించడంతో పాటు లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల, సైనేజ్ ల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదాలకు కారణం కావద్దని డ్రైవర్లకు సూచించారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో సత్ప్రవర్తనతో మెలుగాలని, ప్రమాదాల నివారణకు సహకరిస్తూ ప్రమాదరహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలని సీఐ కోరారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని, రోడ్ల మీద ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపవద్దని సూచించారు. ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకునే సమయంలో, దింపే సమయంలో రోడ్డు పక్కన ఆపాలని, తద్వారా ప్రయాణికుల భద్రత లక్ష్యంగా మన్ననలు పొందాలని సూచించారు. ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలపకుండా ఆటో స్టాండ్ లలో మాత్రమే నిలపాలని కోరారు. వాహనం నడిపే సమయంలో డ్రైవింగ్ పై శ్రద్ధ వహించాలని, అలా కాకుండా భారీ శబ్దాలతో కూడిన మైక్ సెట్లను అమర్చి ప్రయాణికులకు అసౌకర్యం కల్పించవద్దని కోరారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సామజిక బాధ్యత గా క్షతగాత్రులను దగ్గర లో ఉన్న ఆస్పత్రికి తరలిస్తే వారిని బతికించుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, జిల్లా రవాణా అధికారి రంగా రావు, ఎ ఎన్ వి ఐ మధు మరియు సిబ్బంది, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు బొంకూరి నర్సయ్య, తహేర్, అజ్గర్, రెడ్డి మరియు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.





## చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పై అవగాహన కల్గి ఉండాలి...

### జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పై అవగాహన కల్గి ఉండాలని జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు తెలిపారు. బుధవారం జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు రేగడిమద్దికుంట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు మాట్లాడుతూ బాలల సంరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలను వివరించారు బాల్యవివాహాలు,బాల కార్మికులు,మైనర్లకు లైంగిక వేధింపులు,పిల్లలను ఇతర రకాల వేధింపులకు గురి చేస్తే 1098 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. మైనర్  ప్రేమ వివాహాలు,మొబైల్ వాడకం  వల్ల పిల్లలకు జరుగుతున్న నష్టాలను వివరిస్తూ చిన్నతనం నుండి పుస్తక పఠనం వంటి మంచి అలవాట్లు అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

